# ప్రజా తపన
prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

\- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 103 మంగళవారం 06 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# తెలుగు రాష్ట్రాలకు రుతుపవనాలు



**ప్రజా తపన , హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో ఉదయం నుంచి సాయంత్ర వరకు రికార్డు స్థాయిలో ఎండలు మండిపోనున్నాయి. సాయంత్రానికి వెదర్‌ని కూల్ చేసేలా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడబోతున్నాయి. మొత్తానికి ప్రీమాన్‌సూన్ కారణంగా ఇలాంటి డిఫరెంట్ వెదర్ కనిపించనుంది. రుతుపవనాలు 17,18 తేదీల్లో తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ఎంట్రీ అయ్యే ఛాన్స్ ఉంది. 21 నాటికి మొత్తం తెలుగు రాష్ట్రాలను రుతుపవనాలు విస్తరించ వచ్చని వెదర్ మ్యాన్ చెప్పారు. ఈ జూన్‌లో చివరి రెండు వారాలు సాధారణం కంటే తక్కువ వర్ష పాతం నమోదు అయ్యే అవకాశం, జులైలో వర్షాలు ఫర్వాలేదనిపించినా... ఆగస్టు, సెప్టెంబర్‌లో మాత్రం వర్షపాతం లోటు కనిపించనుంది. ఎల్‌నినో ప్రభావం తెలుగు రాష్ట్రాలపై స్పష్టంగా ఉందన్నారు. తెలంగాణలో వారం రోజుల పాటు వేడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని కూడా వివరించింది. పగట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల నుంచి 44 డిగ్రీలకుపైగా నమోదు అయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేస్తోంది. అందుకే రాష్ట్రమంతటా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మూడు రోజులపాటు ఈ అలర్ట్ ఉంటుందని ప్రకటించింది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

02

# ఒడిశాలో ప్రమాదానికి గురైన ట్రాక్ పునఃప్రారంభం

## 51 గంటల తర్వాత సర్వీస్‌లు

**ప్రజా తపన ,భువనేశ్వర్ :**



ఒడిశాలోని బాలోసోర్‌లో ప్రమాదం జరిగిన 51 గంటల తర్వాత సర్వీసులు పునఃప్రారంభమయ్యాయి. బాహనాగ్ వద్ద పట్టాలు పునరుద్ధరించిన తర్వాత ఆదివారం రాత్రి 10.40 గంటలకు తొలి గూడ్సు రైలును వెళ్లనిచ్చారు. రైల్వే మంత్రి దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. జూన్ రెండో తేదీని ధ్వంసమైన ట్రాక్‌ను పునరుద్ధరించిన తర్వాత విశాఖ ఓడరేవు నుంచి రూర్కెలా స్టీల్ ప్లాంట్‌కు వెళ్లే గూడ్స్ రైలు సర్వీస్‌ను ప్రారంభించారు. మరో రెండు రోజు ఈ మార్గాన్ని పూర్తిగా పరిశీలించిన తర్వాతే రెగ్యులర్ సర్వీస్‌లు పునరుద్ధరిస్తారు. తక్కువ సమయంలోనే రైలు మార్గాన్ని పునరుద్ధరించిన సిబ్బందిని మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభినందించారు. ప్రమాదం జరిగిన బహనాగ్ ప్రాంతంలో రైల్వే ట్రాక్ పై పడి ఉన్న రైలు బోగీలను తొలగించే పనులు ముమ్మరంగా సాగాయి. ట్రాక్ పై పడి ఉన్న రైలు బోగీలను ముక్కలు ముక్కలుగా పడి ఉన్న ఎక్స్ ప్రెస్ రైలు బోగీలన్నింటినీ తొలగించారు. పట్టాలు, విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టారు.

ప్రమాదం జరిగిన బాలాసోర్ జిల్లాలోని బహనాగ్ ప్రాంతంలో 51 గంటల తర్వాత రైలు సర్వీసులు తిరిగి ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి అశ్వినీ వైష్ణవ్ భావోద్వేగానికి గురై చేతులు జోడించి రైలుకు నమస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులతో మాట్లాడుతూ ఆచూకీ తెలియని వారిని వీలైనంత త్వరగా గుర్తించి వారి కుటుంబాలకు చేరుసా_మన్నారు. దీని కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మార్గం భారత తూర్పు భాగాన్ని దక్షిణాది రాష్ట్రా లతో

02



## పెట్టుబడులపై సిఎం జగన్ సమీక్ష

**ప్రజా తపన ,విజయవాడ :**

రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మార్చి నెలలో ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. విశాఖ కేంద్రంగా రెండు రోజుల పాటు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఆ సమ్మిట్‌లో పెట్టుబడిదారులతో 13 లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి. చేసుకున్న ఒప్పందాలు ఎంత మేరకు కార్యరూపం దాల్చాయనే అంశంపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష చేపట్టారు. ఈ సమిక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఇంధన

02

# సిఫార్స్ లేఖలపై దర్శనాలు బంద్

**ప్రజా తపన ,తిరుమల**



తిరుమలలో జూలై 15వ తేదీ వరకు శుక్ర, శని, ఆది వారాలలో సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు, సుప్రభాత సేవలను రద్దు చేస్తు న్నట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో విలేకరులతో మాట్లాడుతూ, ఘాట్రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేశామని, మహారాష్ట్రలోని నవీ ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని టిటిడికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, రూ. 100 కోట్ల వ్యయంతో రేమాండ్స్ అధినేత సింఘానియా ఆలయాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారన్నారు. అలాగే టీటీడీ పద్మావతి హృదయాలయంలో ఇప్పటి వరకు 1450 మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించామని, అదేవిధంగా వేసవి సెలవుల్లో

02

# హెటిరో కేటాయింపులు రద్దు


**ప్రజా తపన ,హైదరాబాద్:**



బీఆర్ఎస్ ఎంపీ, హెటిరో ఛైర్మన్ పార్థసారధి రెడ్డికి చెందిన సాయి సింధు ఫౌండేషన్ కు భూ కేటాయింపును తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ పౌండేషన్ కు మేనేజింగ్ ట్రస్టీగా పార్థసాథి రెడ్డి ఉన్నారు. అయితే 2018 సంవత్సరంలో హైదరాబాద్ లోని ఖానామెట్ వద్ద క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ఆ ఫౌండేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందుకు సంబంధించిన జీఓను సవాల్

02

# అనాథలైన పిల్లలకు ఆదానీ సాయం



**ప్రజా తపన ,భువనేశ్వర్ :**

గత మూడు దశాబ్దాల్లో అత్యంత ఘోరమైన రైలు ప్రమాదంగా నిలిచింది ఒడిశా రైలు ప్రమాదం. ఈ దుర్ఘటనలో 277 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు వెయ్యి మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

02

# జమ్మూలో శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం

**ప్రజా తపన , తిరుమల**



జమ్మూలోని మజీన్ గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం నిర్వహించారు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా బింబశుద్ధి కోసం పంచగవ్యాధివాసం చేపట్టారు. ముడిశిలను శిల్పులు చాకచక్యంగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారు. ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం

02

# తెలుగు రాష్ట్రాలకు రుతుపవనాలు

(మొదటిపేజీ తరువాయి)

అత్యధికంగా ఖమ్మంలో 44.6గా రిజిస్టర్ అయింది. అతి తక్కువ ఉష్ణోగ్రత 22.6 హయత్‌నగర్‌లో నమోదు అయింది. ఉష్ణోగ్రతతో బెంబేలెత్తిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ మరో గుడ్ న్యూస్ కూడా చెప్పింది. అక్కడక్కడ ఉరుములు, మెరుపలతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దిగువ స్థాయిలోని గాలులు వాయువ్య దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. దక్షిణ చత్తీస్ గఢ్, పరిసరాల్లోని తెలంగాణ మీద ఒక ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తు వద్ద ఏర్పడింది. దీని వల్ల రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ సహా చుట్టు పక్కల 2, 3 జిల్లాలలో 39 డిగ్రీల నుండి 41 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ అధికారులు అంచనా వేశారు. వర్షాలు పడే అవకాశం ఉన్న జిల్లాలు ఆదిలాబాద్, కొమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, గద్వాల్ లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 41 డిగ్రీలు, 28 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు వాయువ్య దిశ నుంచి గాలి వేగం గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది" అని వెదర్ బులెటిన్ లో పేర్కొన్నారు.

**ఏపీలో ఇలా**

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. అదే సమయంలో వడగాలులు కూడా వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో కూడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. అదే సమయంలో వడగాలులు కూడా వీచే అవకాశం ఉంది.రాయలసీమలో కూడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. అదే సమయంలో వడగాలులు కూడా వీచే అవకాశం ఉంది.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్ అంబేడ్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. 8 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 268 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు వెల్లడించారు. ఏపీ, తెలంగాణలో మేఘావృతంతో నిండిన ఆకాశాలు కనిపిస్తాయి. తెలంగాణలో దక్షిణ భాగం నుంచి ఏపీలోని తూర్పు జిల్లాల వరకు ఆకాశం ఇలానే ఉంటుంది. బంగాళాఖాతంలో బర్మాకు ఆనుకొని అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉంది. అరేబియాలో ఉపరితల ద్రోణి ఏర్పడి ఇవాళ రేపు అల్పపీడన ప్రాంతంగా ఏర్పడే అవకాశం ఉంది. రుతుపవనాలు మరింత ఆలస్యం అయ్యేలా ఉంది. జూన్ మూడో వారం వరకు రుతపవనాలు వచ్చే అవకాశం లేదు. ప్రీమాన్‌సూన్ సీజన్ ప్రస్తుతానికి కొనసాగుతోంది. అందుకే తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడబోతున్నాయి. వర్షాలు పడే ఛాన్స్ ఉన్న ప్రాంతాలు- శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ జిల్లా, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడొచ్చు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ ఉంటుంది. సాయంత్రానికి వర్షాలు పడతాయి. సీమ జిల్లాలో వర్షాలు పడే ఛాన్స్- అనంతపురం జిల్లాలోని పశ్చిమప్రాంతాలు, సత్యసాయి జిల్లా, చిత్తూరు, తిరుపతి జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయి. కర్నూలు జిల్లా, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాలో కూడా వర్షాలు పడతాయి. సముద్రంలో తేమ గాలులు భూభాగంపైకి రావడంతో నెల్లూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. ఆ తేమ ఇప్పుడు సీమ జిల్లాలపైకి వెళ్లింది. అందుకే వర్షాలు పడే అవకాశం ఉంది. పదిరోజుల వాతావరణం చూస్తే.. సీమ జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అవుతుంది. ఉత్తరాంధ్ర అక్కడక్కడ వర్షాలు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడాతాయి.

# పెట్టుబడులపై సిఎం జగన్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

శాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్ కుమార్, టూరిజం సీఈవో కన్నబాబు, ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సిఫార్స్ లేఖలపై దర్శనాలు బంద్

(మొదటిపేజీ తరువాయి)

తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందిస్తున్నాయని.. ఇందుకోసం జూలై 15 వ తేదీ వరకు శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామన్నారు.

# హెటిరో కేటాయింపులు రద్దు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ... 2019లో హైకోర్టులో కొందరు ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. రైట్ సొసైటీతో పాటు ఊర్మిళ, సురేష్ కుమార్... ఎంపీ పార్థ సారధికి భూమిని కేటాయించడంపై తమకు అభ్యంతరం ఉందంటూ పిల్ వేశారు.దీనిపై విచారణ చేపట్టిన సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం.. భూ కేటాయింపును రద్దు చేస్తూ తీర్పు వెలువరిచింది. భూ కేటాయింపుపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను ధర్మాసనం కొట్టివేసింది. భూ కేటాయింపుల విధానానికి అనుగుణంగా దీనిపై పునః పరిశీలను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

# ఒడిశాలో ప్రమాదానికి గురైన ట్రాక్ పునఃప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

అనుసంధానించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ ఘోర ప్రమాదం జరగడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నాటికి పునరుద్ధరించాల్సిన రైలు రాకపోకలను ఆదివారం రాత్రే పునరుద్ధరించి సేవలను ప్రారంభించారు.ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోరమండల్ రైలు ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు చేసింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. సీబీఐ సమగ్ర దర్యాప్తుతో ప్రమాదానికి కారణాలు, బాధ్యులెవరో తేలుతుందన్నారు.
రైలు ప్రమాదం ఘటనలో ఇప్పటికే 275 మంది ప్రాణాలు కోల్పోగా, 800 మందికి పైగా గాయపడ్డారు. కొందరి డెడ్ బాడీలను గుర్తించి వారి కుటుంబసభ్యులకు అప్పగించగా, 170 నుంచి 180 వరకు డెబ్ బాడీలను గుర్తించలేదని, అవి కుళ్లిపోయే అవకాశం ఉండటంతో గుర్తించడం కష్టమేనని కొందరు అధికారులు భావిస్తున్నారు.శుక్రవారం జరిగిన ఈ రైలు ప్రమాదం ప్రపంచ దేశాలను సైతం కలచివేసింది. మెయిన్ లైన్ లో వెళ్లాల్సిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు లూప్ లైన్ లోకి వచ్చి గూడ్స్ రైలును ఢీకొట్టడంతో కొన్ని బోగీలు పట్టాలు తప్పాయి. ఆ తరువాత హౌరాకు వెళ్తున్న యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ రైలు.. కోరమండల్ బోగీలను ఢీకొట్టడంతో భారీ విషాదంగా మారింది.ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, పాయింట్ మెషీన్‌లో చేసిన మార్పు వల్ల రైలు ప్రమాదం జరిగిందని బాలాసోర్ జిల్లాలో ప్రమాద స్థలంలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ కేసు దర్యాప్తును సీబీఐ అప్పగించాలని భావిస్తున్నట్లు అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. రైల్వే బోర్డు తరఫున రైలు ప్రమాదం దర్యాప్తును సీబీఐ చేపట్టాలని సిఫారసు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే ఎవరైనా బయటి వ్యక్తులు స్టేషన్ మాస్టార్ రూములోకి వెళ్లారా అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.

**రోడ్డుపైనే రైల్వే మంత్రి**

ఒడిశాలో మరో రైలు ప్రమాదం జరిగింది. బార్‌గర్ జిల్లాలో ఓ గూడ్స్ ట్రైన్ పట్టాలు తప్పింది. ఐదు బోగీలు ట్రాక్ తప్పి కింద పడిపోయాయి. దుంగురి నుంచి బార్‌గర్ వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపడుతున్నారు. అయితే...ఈ ప్రమాదంపై ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పందించింది. ఈ ఘటనతో రైల్వేకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. ఓ ప్రైవేట్ సిమెంట్ ఫ్యాక్టరీకి చెందిన గూడ్స్ ట్రైన్ ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే అదుపు తప్పి పడిపోయిందని స్పష్టం చేసింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోరమండల్ రైలు ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు చేసింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. సీబీఐ సమగ్ర దర్యాప్తుతో ప్రమాదానికి కారణాలు, బాధ్యులెవరో తేలుతుందన్నారు. రైలు ప్రమాదం ఘటనలో ఇప్పటికే 275 మంది ప్రాణాలు కోల్పోగా, 800 మందికి పైగా గాయపడ్డారు. కొందరి డెడ్ బాడీలను గుర్తించి వారి కుటుంబసభ్యులకు అప్పగించగా, 170 నుంచి 180 వరకు డెబ్ బాడీలను గుర్తించలేదని, అవి కుళ్లిపోయే అవకాశం ఉండటంతో గుర్తించడం కష్టమేనని కొందరు అధికారులు భావిస్తున్నారు. శుక్రవారం జరిగిన ఈ రైలు ప్రమాదం ప్రపంచ దేశాలను సైతం కలచివేసింది. మెయిన్ లైన్ లో వెళ్లాల్సిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు లూప్ లైన్ లోకి వచ్చి గూడ్స్ రైలును ఢీకొట్టడంతో కొన్ని బోగీలు పట్టాలు తప్పాయి. ఆ తరువాత హౌరాకు వెళ్తున్న యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ రైలు.. కోరమండల్ బోగీలను ఢీకొట్టడంతో భారీ విషాదంగా మారింది. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, పాయింట్ మెషీన్‌లో చేసిన మార్పు వల్ల రైలు ప్రమాదం జరిగిందని బాలాసోర్ జిల్లాలో ప్రమాద స్థలంలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ కేసు దర్యాప్తును సీబీఐ అప్పగించాలని భావిస్తున్నట్లు అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.

# అనాథలైన పిల్లలకు ఆదానీ సాయం

(మొదటిపేజీ తరువాయి)

అందులో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది ఈ రైలు ప్రమాదం. ఎంతో మంది తమ వారిని కోల్పోయారు. చిన్నా పెద్దా చాలా మంది చనిపోయారు. గుండెలవిసే రోదనలు ఆ ప్రాంతంలో మిన్నంటింది. ఈ ప్రమాదంలో పలువురు చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయి అనాథలుగా మారారు. ఇలాంటి దుర్భర పరిస్థితిలో తన వంతు సాయం చేసేందుకు బిలియనీర్, దిగ్గజ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ ముందుకొచ్చారు. ఈ దుర్భర స్థితిలో మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువు బాధ్యతను తాము తీసుకుంటామని గౌతమ్ అదానీ ప్రకటించారు. వారి చదువుకు అయ్యే ఖర్చునంతా తామే భరిస్తామన్నారు. ఉచితంగా విద్యను అందించి వారికి మంచి భవిష్యత్ కల్పిస్తామని చెప్పారు. ఈ మేరకు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. 'ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంతో అందరం తీవ్రంగా కలత చెందాం. ఈ ఘోర దుర్ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పాఠశాల విద్యను అందించాలని అదానీ గ్రూప్ నిర్ణయించుకుంది. బాధితులను ఆదుకోవడం మనందరి ఉమ్మడి బాధ్యత. వారి కుటుంబాలకు, పిల్లలకు మంచి భవిష్యత్ అందించండి' అంటూ గౌతమ్ అదానీ తన ట్వీట్ లో పేర్కొన్నారుఒడిశా రైల్వే ప్రమాదంపై ఉన్నతాధికారులు కీలక వివరాలు వెల్లడించారు. ఇప్పటికే రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ "ఎలక్ట్రానిక్ ఇంటర్‌లింకింగ్ సిస్టమ్"లో లోపం వల్ల ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలిపారు. రైల్వే బోర్డ్ అధికారులు దీనిపై మరికొన్ని వివరాలు అందించారు. వాళ్లు చెప్పిన వివరాల ఆధారంగా చూస్తే.. ప్రమాదం జరిగిన బాలాసోర్‌లోని బహనగబజార్ వద్ద నాలుగు ట్రాక్‌లున్నాయి. ఇందులో మధ్యలో ఉన్న రెండు మెయిన్ లైన్స్. వీటికి రెండు వైపులా లూప్ లైన్స్ ఉన్నాయి. ఈ రెండు లూప్ లైన్స్‌లోనూ రెండు గూడ్స్ ట్రైన్‌లు ఐరన్ ఓర్ లోడ్‌తో ఉన్నాయి. అదే సమయానికి షాలిమార్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ చెన్నై నుంచి హౌరా వైపు వస్తోంది. అటు బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా హౌరా నుంచి వస్తోంది. మధ్యలో ఉన్న రెండు మెయిన్ లైన్స్‌కీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గంటకు 128కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తోంది. హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 126కిలోమీటర్ల వేగంతో వస్తోంది. సిగ్నలింగ్‌లో పొరపాటు వల్ల కోరమాండల్ లూప్‌లైన్‌లోకి వెళ్లి గూడ్స్‌ని ఢీకొట్టినట్టు రైల్వే బోర్డ్ అధికారులు వివరించారు. అయితే.. ఇది కచ్చితంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వల్లే జరిగిందని చెప్పడానికి లేదని వెల్లడించారు.

# చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్రులదే

**కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారు**

**గంగపుత్రుల కులవృత్తిని పంచడమేంటి**

**గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంఘం అధ్యక్షులు**

**తిరుపతి**



జగిత్యాల తర తరాలుగా,యుగయుగాలుగా చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులదని ఇదే మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా గంగపుత్రులకు తీరని అన్యాయం జరుగుతోందని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అద్యక్షులు సముద్రాల తిరుపతి అన్నారు. సోమవారం దుబాయ్ లో ఆ సంఘ సభ్యులతో తిరుపతి సమావేశం నిర్వహించారు. ఆ తదుపరి జగిత్యాల ప్రెస్ క్లబ్ కు ప్రకటన పంపారు. ఇందులో చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులకే ఉందన్నారు. ఇదే మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారన్నారు. కానీ గంగపుత్రుల జన్మహక్కు లో ముదిరాజ్ లతో పంచుకోవడం బాధాకరమన్నారు. మత్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పదవిని పిట్టల రవీందర్ కు ఇవ్వడాన్ని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ ఎస్ పార్టీలోని గంగపుత్రులకు ఎవరికి ఇచ్చినా సంతోషించే వారమని తిరుపతి పేర్కొన్నారు. ఇప్పటికైనా గంగపుత్రుల గుండ్ల కులస్తుల జన్మహక్కును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అప్పుడే గంగపుత్రులకు న్యాయం జరుగుతుందని తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల శంకర్,కార్యదర్శి బోరే ఇందయ్య గంగపుత్ర, కోశాధికారి సముద్రాల నరేష్, మేడి రమేష్, గుమ్ముల శ్రీనివాస్,గౌరవ సలదారులు పల్లికొండ రాములు, బింగి రాజు,బోరే రాజన్న, హనుమంతుపల్లి అధ్యక్షులు బింగి పోషన్న, సభ్యులు కమలాకర్, రేకులపల్లి అధ్యక్షులు శేఖర్ కొండ్రు, పందిరి చంద్రయ్య పాల్గొన్నారు.

# చెట్టు కు వందనం - ప్రకృతి కి ప్రణామం

**నంద్యాల**

రైల్వే స్టేసులో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం రైల్వే డాక్టర్ జ్యోత్స్న ప్రియ దర్శిని మరియు రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ రంగస్వామి బోయ మాట్లాడుతూ మానవుని చర్యల కారణంగా భూతాపం పెరిగిపోతోంది, దీనికి విరుగుడు చికిత్స కేవలం మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంపొందించడం మాత్రమే అని అన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవలసిందిగా పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి కనీసం మూడు మొక్కలను దత్తత తీసుకొని వాటిని సంరక్షించి వృక్షాలుగా తీర్చి దిద్దడం ద్వారా ప్రకృతి రుణం తీర్చుకోవాలి అని అన్నారు. అనంతరం వేప చెట్టుకు పూలదండను వేసి రైల్వే డాక్టర్ జ్యోత్స్న ప్రియ దర్శిని మరియు రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ రంగస్వామి,సిబ్బంది పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నంద్యాల:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ గారి చేతులమీదుగా పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన కార్యక్రమం అనంతరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, తదితరులు పాల్గొన్నారు

# జమ్మూలో శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడం కోసం పంచగవ్యాలైన పాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకం చేశారు. ముందుగా అక్షిణ్మోచనం, నవకలశస్నపనం నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డెప్యూటీ ఇఇ రఘువర్మ, డెప్యూటీ ఇఇ(ఎలక్ట్రికల్) చెంగల్రాయలు, ఏఈవో కృష్ణారావు, ఏఈ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరో రెండు రోజులు ఉక్కపోతలే

**హైదరాబాద్ :**

తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి మెదక్‌లో జిల్లాలో వర్షం కురియడంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దీనికి భిన్నంగా వాతావరణ పరిస్థితి ఉంది. ఏపీలో భానుడి ప్రతాపం తగ్గట్లేదు. నాలుగు నాలుగు రోజుల నుంచి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల నుంచి 46 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. గాలిలో తేమశాతం తగ్గిపోవడంతో.. వడగాలుల ప్రభావం పెరిగింది. ముఖ్యంగా దక్షిణ కోస్తా జిల్లాల్లో ఉక్కపోత పెరిగిపోయింది.ఇదిలా ఉంటే సోమ, మంగళవారాల్లోనూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వీలైనంత వరకు ఎండలోకి రావొద్దని సూచిస్తున్నారు. అయితే ఉత్తర కోస్తాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలో కూడా గరిష్ఠంగా 42 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా సాయంత్రానికి కొంత చల్లబడుతోంది. ఇక ఏపీకి నైరుతి రుతుపవనాలు ఈ నెల 8వ తేదీన వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అప్పటి వరకు రాష్ట్రంలో ఇలాంటి వాతావరణ పరిస్థితే కొనసాగే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఆ ఇద్దరి భేటీ వెనుక..పవన్

**విజయవాడ :**

ఏపీలో ఎన్నికల రాజకీయం మొదలైంది. టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైంది. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ ద్వారా బీజేపీతో పొత్తు దిశగా తొలి అడుగు పడింది. ఈ పొత్తుల వ్యవహారంలో సీట్ల సర్దుబాటు అంశంపైన జనసేన నేత నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేసారు. సీట్లపైన పవన్, చంద్రబాబు చర్చిస్తారని చెప్పటం ద్వారా పొత్తు ఖాయమైందని స్పష్టం చేసారు. ఇదే సమయంలో తన సీటు గురించి ప్రకటన చేసారు. టీడీపీ, జనసేన పొత్తు ప్రకటన లాంఛనమే. బీజేపీతో టీడీపీ అధినేత చంద్రబాబు చర్చలు ప్రారంభించారు. ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు. ఆ సమావేశానికి బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డా హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో బీజేపీ తో మైత్రి దిశగా చంద్రబాబు నుంచి ప్రతిపాదన అంది నట్లుగా సమాచారం. తెలంగాణలో బీజేపీకి తమ నుంచి సహకారం ఉంటుందని.. ఏపీలో తమకు బీజేపీ సహకారం కావాలని చంద్రబాబు ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇటు టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా మనోహర్ కీలక వ్యాఖ్యలు చేసారు. సీట్ల సర్దుబాటు వ్యవహారం రెండు పార్టీల అధినేతలు చర్చిస్తారని వెల్లడించారు. ఇప్పటికే జనసేనాని పవన్ సర్వే నివేదికలతో సిద్దం అయ్యారు. తాను ఎక్కడ పోటీ చేయాలనే అంశంతో పాటుగా తమ పార్టీ బలం..బలహీనతల పైన క్షేత్ర స్థాయి సమాచారం సేకరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి పవన్ తన వారాహి యాత్ర ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగా గోదావరి జిల్లాల నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఇప్పుడు చంద్రబాబు ఢిల్లీ యాత్రలో చోటు చేసుకుంటున్న పరిణామాల ఆధారంగా..అవసరం అయితే పవన్ మరోసారి బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ ప్రతిపాదన కారణంగానే ఇప్పుడు చంద్రబాబు, అమిత్ షా భేటీ జరిగిందని.. మూడు పార్టీలు కలిసి 2014 ఎన్నికల తరహాలో మరో సారి వైసీపీ లక్ష్యంగా ఎన్నికల పొత్తులు ఉంటాయని చెప్పుకొచ్చారు. నెలరోజుల పాటు సంతాప సభలు తెనాలి నుంచి మనోహర్: ఇటు మనోహర్ తాను తెనాలి నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. టీడీపీ, జనసేన పొత్తులో తెనాలి సీటు పైన కొద్ది రోజులుగా చర్చ సాగుతోంది. టీడీపీ సీనియర్ నేత ఆలపాటి..మనోహర్ మధ్య సీటు ఎవరికి దక్కుతుందనే చర్చ సాగింది. ఇప్పుడు మనోహర్ స్వయంగా తన సీట పైన క్లారిటీ ఇచ్చారు. మనోహర్ జనసేనలో ప్రస్తుతం దాదాపుగా నెంబర్ టు స్థానంలో ఉన్నారు. మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తానని చెప్పటం ద్వారా టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా తొలి సీటు ఖరారైనట్లుగానే భావించాలని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెనాలిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దటం తన కలగా మనోహర్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో, ఇక పొత్తులు ఖాయం కావటంతో..సీట్ల ఖరారు పైన ప్రకటనలు మొదలయ్యాయి

# లక్ష మంది ఐటీ ప్రొఫెషనల్స్ తో వైసీపీ

**విజయవాడ :**

ఏపీలోని అధికార వైఎస్సార్సీపీకి చెందిన ఐటీ విభాగం వినూత్నంగా లక్ష మంది ఐటీ ప్రొఫెషనల్స్‌తో ఒక భారీ ఐటీ సైన్యాన్ని రూపొందిస్తోంది. దీనికి సంబంధించి మిషన్ ఐటీ ఆర్మీని ఆ పార్టీ ఐటీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌కుమార్ రెడ్డి పోసింరెడ్డి శనివారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఆ పార్టీ ఐటీ విభాగం ఐటీ ప్రొఫెషనల్స్‌తో ఒక భారీ సదస్సును నిర్వహించింది. ఈ సదసుకు హైదరాబాద్ జంటనగరాల్లోని వైసీపీ అభిమానులైన ఐటీ ఉద్యోగులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ ఐటీ ప్రొఫెషనల్స్ భారీ ఎత్తన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి ఒక బలమైన శక్తిమంతమైన ఐటీ సైన్యం ఉండాలని తాము భావించామన్నారు. మిషన్ ఐటీ ఆర్మీ పేరిట వైసీపీకి ఒక భారీ ఐటీ ఆర్మీని ఆవిష్కరిస్తున్నామన్నారు. వైసీపీ ఐటీ విభాగానికి 5 లక్షలకు పైగా సభ్యత్వముందన్నారు. వీరిలో కనీసం లక్ష మందితో బలీయమైన ఐటీ సైన్యాన్ని ఏర్పాటు చేసి పార్టీ సేవలకు అంకితం చేయాలనే ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను ప్రారంభించామన్నారు. పార్టీ అభిమానులైన ఐటీ నిపుణులు, ఉద్యోగులంతా కూడా ఈ సైన్యంలో చేరి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. దీని కోసం ప్రత్యేక పోర్టల్‌ను ఆరంభించామన్నారు.అంతా కూడా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడ గ్రామీణ యువత, గ్రామాల్లోని ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లతో మమేకమవుతారని, వారి సాధకబాధలు తెలుసుకుని వారికి మంచి ఉద్యోగావకాశాలు లభించేలా ఈ వేదిక కృషి చేస్తుందన్నారు. అలాగే పార్టీ విజయాలను, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ సాధించిన విజయాలను, సంక్షేమ కార్యక్రమ ఫలాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామన్నారు. ఈ తరహా సదస్సులను దేశంలోని ముఖ్య పట్టణాల్లో నిర్వహించి ఆ ప్రాంతాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్‌తో అనుసంధానమవుతామన్నారు. ఐటీ వింగ్ పార్టీకి, పార్టీ అభిమానులైన ఐటీ ప్రొఫెషనల్స్‌కు మధ్య ఒక వారధిగా వ్యవహరిస్తుందన్నారు. చంద్రబాబుది రియల్ ఎస్టేట్ వ్యాపారం తాను ఐటీ అభివృద్ధి చేశానని టీడీపీ నేత చంద్రబాబు నిత్యం సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటుంటారని సునీల్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. నిజానికి హైదరాబాద్‌లో ఐటీ ప్రగతికి బీజం పడింది మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డ హయాంలో అయితే తదనంతరం ఐటీ ఊపందుకుంది మాత్రం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనేనని, ఇవేవో దాచేస్తే దాగే గణాంకాలు కావని, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చెప్పిన లెక్కలేనని చెప్పారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ పేరిట ఆయన హంగామా చేసి తన వాళ్ల చేత భూములు కొనిపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని విమర్శించారు. అమరావతిలో కూడా అలాగే రాజధాని పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రాష్ట్రాన్ని ముంచేశారన్నారు. కోవిడ్ కష్టాలు చుట్టుముట్టినా కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ రాష్ట్రాన్ని ప్రగతి పథంవైపు సమర్థవంతంగా నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి ఊపందుకుంటోందన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఏపీవైపు చూస్తోందని, విశాఖపట్నం ప్రఖ్యాత ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెంది, దేశంలోని పెద్ద పెద్ద నగరాలతోనే పోటీపడబోతోందన్నారు. ఇప్పటికే ఇక్కడ అదాని లాంటి సంస్థ అతి పెద్ద డాటా కేంద్రాన్ని ఏర్పాటు చేసి 50వేల ఉద్యోగాలు కల్పించబోతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఐటీ విధానపత్రం ద్వారా రాబోయే మూడేళ్లలో మరో 50వేల ఉద్యోగాలు ఈ రంగంలో కల్పించబోతున్నామన్నారు.

# బలవంతంగా కూతురికి ఇంజక్షన్లు

**విజయనగరం :**

కన్న కూతురి పట్ల ఓ తల్లి అత్యంత పాశవికంగా వ్యవహరించింది. తొమ్మిది నెలలు కడుపులో మోసి కంటికి రెప్పలా కాపాడుకుంది. పుట్టిన పాప అందంగా ఉండడంతో.. ఆమెకు సినిమాలపై ఉన్న పిచ్చితో పాపను హీరోయిన్ చేయాలనుకుంది. కానీ కూతురు చిన్నగా ఉండడంతో.. ఇప్పుడు సినీ రంగంలోకి పంపించలేకపోయింది. దీంతో ఎలాగైనా సరే హీరోయిన్ ను చేయాలనుకుని పాపకు డ్రగ్ ఇంజెక్షన్లు ఇప్పిస్తోంది. ఆ తర్వాత డబ్బుల కోసం కూతురును వ్యభిచారం చేయించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది ఆ తల్లి. ఈ టార్చర్ భరించేలని ఆ బాలిక రోజూ విపరీతంగా ఏడుస్తున్నా పట్టించు కోకుండా కన్నబిడ్డతోనే వ్యాపారం చేసి కోటీశ్వరురాలు అవ్వాలనుకుంది. అయితే ఈ హృదయవిదారక ఘటన విజయనగరంలో వెలుగులోకి వచ్చింది. కూతురుని హీరోయిన్ చేయాలనే పిచ్చిలో నరకం చూపింది. మాయగాళ్ల మాటలు విని అభం శుభం తెలియని బాలికకు ఇంజెక్షన్లు ఇచ్చి శరీరాన్ని కుళ్ల బొడిచింది. మాట వినకపోతే చిత్రహింసలు పెట్టి వేధించింది. ఆ బాధ భరించలేక బాలిక చైల్డ్ లైన్ అధికారులను ఆశ్రయించడంతో ఎట్టకేలకూ తల్లి చెర నుండి బయటపడింది. ఈ వ్యవహారం సంచలనంగా మారింది.విజయనగరం తోటపాలెంలో నివాసం ఉండే మహిళకు కుమార్తె పుట్టిన తర్వాత భర్త చనిపోయాడు. దీంతో ఆమె మరో వ్యక్తితో కలిసి ఉంటున్నట్లు సమాచారం. మొదటి భర్తతో పుట్టిన బాలిక విశాఖలో ప్రభుత్వ విద్యాసంస్థలో ఇటీవలే టెన్త్ క్లాస్ పూర్తి చేసి, వేసవి సెలవులకు ఇంటికొచ్చింది. పాపను ఇప్పుడే సినిమాల్లోకి పంపాలంటే పెద్దగా అయ్యేలా ఇంజెక్షన్లు ఉంటాయని కూడా ఆమెకు తెలిపాడు. దీంతో ఆమె కూడా పాప త్వరగా ఎదిగితే కోట్లు సంపాధించొచ్చు, హీరోయిన్ అయిపోతుందని.. డ్రగ్ ఇంజెక్షన్లు ఇవ్వడం ప్రారంభించాడు. అది తట్టులకోలేని బాలిక వద్దమ్మా, వద్దమ్మా అంటూ గుండెలవిసేలా రోదించింది. అయినా కూతురు బాధను పట్టించుకోకుండా ఇంజెక్షన్లు ఇస్తూనే పోయింది. ఇది చాలదన్నట్లు పెద్ద పెద్ద వాళ్ల కోరికలు తీర్చితే.. పెద్ద పెద్ద సినిమాల్లో ఆఫర్లు ఇస్తారని చెప్పింది. మంచి భవిష్యత్తు ఉంటుందని.. కోట్లు సంపాదించొచ్చు అని ప్రలోభపెట్టేది. కానీ బాలిక మాత్రం అందుకు అస్సలే ఒప్పుకోలేదు. దీంతో కూతురు తనకు నచ్చినట్లు చేసేలా చేసుకునేందుకు చిత్రహింసలు పెట్టింది. బాలికకు పలుమార్లు నిద్రమాత్రలు కూడా ఇచ్చింది. దీంతో బాలిక ఆరోగ్యం పాడైంది. లేవలేని పరిస్థితికి చేరుకుంది. చివరకు చైల్డ్ లైన్ అధికారులకు చెప్పడంతో, వాళ్లు అధికారులు , పోలీసులకు సమాచారం ఇచ్చి బాలికను రక్షించారు.మరోవైపు ఈ ఘటనపై పోలీసులు కూడా స్పందించి దర్యాప్తు చేపట్టారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదుతో తల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారిని కూడా విచారించారు. వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు జిల్లాఎస్పీ దీపిక. అయితే తల్లి పెట్టిన మానసిక, శారీరక వేధింపులతో పాటు అవయవాలు పెరగటానికి ఇచ్చిన మెడిసిన్ కారణంగా బాలిక తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆమె కోలుకోవడానికి కొంత సమయం పట్టవచ్చంటున్నారు వైద్యులు. మొత్తానికి స్టెరాయిడ్స్ లాంటి ఇంజక్షన్లు మొదటికే మోసం అంటున్నారు వైద్య నిపుణులు. ఇవి ఒక్కోసారి ప్రాణాలమీదకి తెస్తాయని హెచ్చరి స్తున్నారు. ఇలాంటి వాటిని ఎవరూ ప్రోత్సహించవద్దంటున్నారు.

# పొత్తు పొడిచేనా...

**విజయవాడ:**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజులపాటు ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగనుందని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాలపాటు కొనసాగింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై బీజేపీ పెద్దలతో చంద్రబాబు చర్చించారు.ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కావడంతో పొత్తుల విషయంపై చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారని ఏపీలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు కూడా వచ్చే ఉండటంతో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను ఆహ్వానించడంతో పాటు పాత మిత్రులను తమతో కలిసిరావాలని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ సీఎం వైఎస్ జగన్ పలుమార్లు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రం పెద్దలను కలుస్తుంటారు. రాష్ట్రానికి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, రాజధాని, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో పలుమార్లు ఢిల్లీలో భేటీ అయి జగన్ చర్చించారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు ఢిల్లీ పర్యటన పొలిటికల్ అజెండా కోసమేనని ప్రచారం జరుగుతోంది.జనసేన పార్టీ ఇదివరకే వైఎస్సార్ సీపీ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దని చెబుతోంది. బీజేపీతో కలిసి ఉంటామని పవన్ కళ్యాణ్ ప్రకటనలు సైతం చేశారు. అయితే వీరికి మరింత బలం చేకూరాలంటే టీడీపీతో కలిసి రాజకీయ పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళితే ప్రయోజనం ఉంటుందని ఢిల్లీ పర్యటనలో భాగంగా అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఎన్డీఏలో చేరకపోయినా వైఎస్ జగన్ కేంద్రం నిర్ణయానికి మద్దతు తెలుపుతుంటారు. అవసరమైతే వైఎస్సార్ సీపీ ఎన్డీఏ కూటమిలోకి వస్తుందని, టీడీపీకి మాత్రం ఛాన్స్ ఇవ్వవద్దని సీఎం జగన్ ఇటీవల ఢిల్లీ పర్యటనలో బీజేపీ పెద్దలను కోరినట్లు వాదన సైతం వినిపిస్తోంది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన సక్సెస్ అయితే 2014 కూటమి పదేళ్ల తరువాత మరోసారి ఏపీలో రిపీట్ కానుంది. ఆజాది కా అమృత్ మహోత్సవ్ సమయంలో 2019 ఎన్నికల తర్వాత ప్రధాని మోదీని చంద్రబాబు ఒకసారి కలిశారు. జీ20 సన్నాహక సదస్సు సందర్భంగానూ మరోసారి మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశాలున్నాయి. గతంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించిన విషయాలను బీజేపీ పెద్దలతో చంద్రబాబు ప్రస్తావించనున్నారు. రేపు ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది. తన అనుభవం ఏపీలో ప్రభావం చూపుతుందని ప్రధానితో సైతం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుపై జనసేన, బీజేపీ ప్రకటనలు చేస్తున్న క్రమంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్డీఏ నుంచి వైదొలిగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లేఖ.. గతంలో ఎన్డీఏ నుంచి టీడీపీ వైదొలగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లేఖ రాశారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం దురదృష్టకరం, ఏకపక్ష నిర్ణయం అన్నారు. అభివృద్ధికి బదులుగా రాజకీయ అంశాలతో టీడీపీ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చునని చంద్రబాబుకు రాసిన లేఖలో షా పేర్కొన్నారు.

# జపాన్ సకురా సందర్శనకు ఎంపికైన అల్ఫోర్స్ జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ గ్రహీతలు

**కరీంనగర్,**

విద్యార్థులను అత్యున్నత శిఖారాలను అధిహె?రించే విధంగా ప్రేరణ కల్గించాలని, అన్ని విధాలుగా చేయూతనందించాలని తద్వారా వారికి సృజనాత్మకత పెంపొదించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యసంస్థల కేంద్రకార్యాలయంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిష్టాత్మక జపాన్ లోని సకూర సందర్శనకు అవకాశం వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశనండే వివిధ అంశాలపట్ల విస్తృత అవగాహన కల్పించాలని మరియు పోటీతత్వాన్ని పెంపొందించి కొత్త విషయాలు తెలుసుకునే విధంగా ప్రోత్సాహం అందించడం ప్రాధమిక భాధ్యత అని తెలిపారు. ప్రతిఒక్కరు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల సమక్షంలో వారి పర్యవేక్షణలో సాధన చేసి అంశాల వారిగా పట్టుసాధించాలని , ఆదర్శంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే ప్రోత్సాహం అందిస్తున్నామని మరియు వివిధ పోటీలలో పాల్గొనేందుకు చేయూతనందించాలని కోరుతూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు.ఇటీవల కాలంలో ఢిల్లీలో నిర్వహింపబడిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ విశేష ప్రతిభను చాటిన ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చెందిన వి.శ్రీహిత, 12వ తరగతి మరియు ఎం. పూజశ్రీ, 9వ తరగతి అత్యుత్తమ వారు తయారు చేసిన నమూనాలను వివరించి మన్ననలను పొందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం వారి సాంకేతిక మంత్రిత్వశాఖ వారిచే ప్రశంసింపబడి త్వరలో జపాన్లోని సకూరలో చాలా గొప్పగా స్పూర్తినింపే విధంగా నిర్వహింపబడే కార్యక్రమానికి ఎంపికవ్వడం వారి ప్రతిభకు పట్టం లాంటిదని హార్షం వ్యక్తం చేశారు.వి. శ్రీహిత: మల్టీపర్పస్ ఆపరేటడ్ మెషిన్ఎం. పూజశ్రీ: స్కూల్ బస్ వీల్ అక్సిస్ కెమెరాఅతి తక్కువ ఖర్చుతో ఈ నమూనాలను రుపొందించడమే కాకుండా భిన్నమైన ఆలోచనలతో వినూత్నంగా సృజనాత్మకంగా తయారుచేసి జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా ప్రశంసలను పొందారని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. భారత రాష్ట్రపతి శ్రీమతి దౌపది మూర్ము ఇటీవల కాలంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహింపడిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులచే రుపాదించిన నమూనాలను విక్షించడం జరిగినదని తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో నమూనాలను ప్రదర్శించి నూతన ఒరవడికి భీజం వేశారు. వారి అద్భుత ప్రదర్శనలతో తెలంగాణ ఖ్యాతి మరింత పెరిగిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తిలేదని చెప్పారు.విదేశీ పర్యటనకు ఎంపికవటంపట్ల,విశేష ప్రతిభను చాటడంపట్ల కరీంనగర్, పెద్దపల్లి పాలనాధికారులు, విద్యధికారులు, సైన్స్ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రశంసనీయమైన ఫలితాలను నమోదు చేసి నూతన చరిత్రను సృష్టించాలని ఆకాంక్షించారు.

# కొండేపి నియోజకవర్గంలో హై టెన్షన్ వాతావరణం

**ఒంగోలు**

ప్రకాశం జిల్లాలో మరోసారి రాజకీయం వేడెక్కింది. టిడిపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి ఇంటిని ముట్టడించడానికి వైసిపి ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గం ఎమ్మెల్యే స్వామి మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసిపి నిరసన కార్యక్రమం చేపట్టింది. లబ్ధిదారులు, కార్యకర్తలు 2000 వేలమందితో కలిసి చెంబులతో ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి అశోక్ బాబు ప్రయత్నం చేసారు. అయనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి.. టంగుటూరు వైసీపీ పార్టీ ఆఫీస్ ఎదుట ఫ్లకార్డులు పట్టుకుని కొండపి వైసీపీ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు నిరసన తెలియజేసారు. ఈ నేపధ్యంలో టంగుటూరు, తూర్పు నాయుడుపాలెంలో వేలామంది పోలీసులు భారీగా మోహరించారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు

## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**కోరుట్ల,**

పర్యావరణ పరిరక్షణ తోనే భావితరాలకు భవిష్యత్తు అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు..సోమవారంజూన్-5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికోరుట్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య- అనిల్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లతో కలసి మొక్కలు నాటారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి అందిస్తున్న వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తే భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన గాలి, నీరు పొందలేవని చెప్పారు. ప్రకృతిలో భాగమైన వృక్షలను సంరక్షించడం ద్వారా పరిశుభ్రమైన గాలి అందరికీ లభిస్తుందన్నారు. సకాలంలో వర్షాలు పడాలన్న వృక్ష సంపదను కాపాడుకోవాలని సూచించారు.వివిధ రకాల కాలుష్యాలను అధిగమించడానికి మానవాళి స్వచ్ఛమైన ప్రాణవాయువును పీల్చడానికి పచ్చని చెట్లను పెంచడం ద్వారా మాత్రమే సాధ్యమవు తుందన్నారు. విద్యార్థి దిశ నుండి ఉద్యోగస్తుల వరకు తమ తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగ్యస్వాము లమవుతామని గుర్తెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి బట్ట సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేస్తూ, జ్యూట్ బ్యాగులను మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చిటి వెంకట్రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు ఆడెపు మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుశ్రీ వేంకటేశ్వర సమాఖ్య సభ్యులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 31 వ వార్డులోని శ్రీ వేంకటేశ్వర సమాఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ హజరై సమాఖ్య సంఘం సభ్యులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.అలాగే ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలను సంఘం సభ్యులకు తెలియజేశారు.

## వ్యూహం లెక్కేంటీ

**విజయవాడ**
దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎపుడు ఎలా ప్రవర్తిస్తారో ఎవరూ చెప్పలేరు. మనసులో ఏది ఉంటే ఆ విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పేస్తారు. దాన్నే ఆర్జీవి మార్క్ స్టైల్ అని పిలుస్తుంటారు. కొన్నేళ్లుగా వర్మ తన చేతలతో, వ్యాఖ్యలతో వివాదాస్పద వ్యక్తిగా ముద్ర వేయించుకున్నారు. అతను ఏం చేసినా సంచలనం అవుతోంది. ఏమీ చేయకుండా కామ్ గా ఉన్నా ఏదో ఒక సంచలనానికి తెరలేపుతున్నట్లే చేసే సినిమాలతో సంచలనం సృష్టించిన వర్మ తాజాగా చెత్త సినిమాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఏదో ఒక వివాదాస్పద అంశాన్ని ఎంచుకోవడం, దాన్ని సినిమాగా తీయడం ఆయన శైలిగా మారింది. 'వ్యూహం' పేరుతో రాజకీయ సినిమా తీయబోతున్నట్టు ప్రకటించారు. ఆలోచనకు, అహంకారానికి మధ్య జరిగే యుద్ధం అంటూ క్యాప్షన్ కూడా చెప్పారు. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కబోతోంది. బయోపిక్ కాదని, కానీ అంతకన్నా లోతైన రియల్ పిక్ అన్నారు. వందకు వంద శాతం నిజాలే ఉంటాయన్నారు. ఈ చిత్రానికి 'వ్యూహం' అనే పేరు ఖరారు చేశారు. జగన్ పాత్రలో అజ్మల్, భారతి పాత్రలో మానస నటించబోతున్నారు. అజ్మల్ విషయానికొస్తే.. ఈయన గతంలో వర్మ తెరకెక్కించిన 'అమ్మరాజ్యంలో కడప బిడ్డలు' సినిమాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాత్రలో నటించారు. ఇపుడు మరోసారి వైఎస్ జగన్ పాత్రలో నటించడం విశేషం. 'అహంకారానికి ఆలోచనకు మధ్య జరిగే యుద్ధం' ఇతివృత్తంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రామదూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్ నిర్మిస్తున్నారు. త్వరలో ఇతర వివరాలను ప్రకటిస్తామని చెప్పారు

## రైలు ఢీకొని ఇద్దరు యువకుల దర్మరణం

**మెదక్**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రహ్మనపల్లిలో రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతుల్లో ఒకరు బ్రహ్మనపల్లి కి చెందిన యాదిగిరి గా గుర్తించారు. .మరో యువకుడు ఎవరన్న దానిపై రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనలో ఓ యువకుడి మృతదేహం నుజ్జునుజ్జయింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా..? ఆత్మహత్య అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే 24 గంటల విద్యుత్ సరఫరా-మంత్రి తలసాని

**హైదరాబాద్**
విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు దశాబ్ది ఉత్సవాల లో భాగంగా మారేడ్ పల్లి లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అరకొర విద్యుత్ సరఫరా తో ప్రజలకు అవస్థలు తప్పలేదు. వేసవి వచ్చిందంటే విద్యుత్ కోసం ధర్నాలు, రాస్తారోకో లు జరిగేవి. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ తో 24 గంటల విద్యుత్ సరఫరా సాధ్యమైనది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల విద్యుత్ లేదని అన్నారు.

## వృద్ధురాలి దారుణ హత్య

**రంగారెడ్డి**

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధి హయత్ నగర్ లో దారుణం జరిగింది. ఆదివారం రాత్రి హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని తొర్రూరు గ్రామంలో దోపిడీ దొంగల ముఠా హల్చల్ చేసింది. ఒక ఇంట్లో వృద్ధురాలు సత్యమ్మను చంపివేసింది. సత్యమ్మ ను హత్య చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది.

## సూరారం పోలీసు స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**రంగారెడ్డి**
సైబరాబాద్ పరిధి మేడ్చల్ జోన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన సూరారం పోలీస్ స్టేషన్ను మంత్రి మల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే వివేక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లతో క్రైమ్ రేట్ ను పూర్తిగా కట్టడి చేసే అవకాశం ఉందని అన్నారు. గతంలో సూరారం లో విచ్చలవిడిగా క్రైమ్ జరిగేదని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఈ నూతన పీఎస్ ఏర్పాటు తో పూర్తిగా నేర నియంత్రణ కట్టడవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేర నియంత్రణ ఉండడం వల్ల పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తున్నాయని మల్లారెడ్డి అన్నారు

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్**
హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. నాంపల్లిలోని టీఎస్పీఎస్సీ కార్యాలయం ఎదుట బీఎస్పీ కార్యకర్తలు ధర్నా నిర్వహించడంతో వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ లో ఇంటి దొంగలను తక్షణమే అరెస్టు చేయాలని, కమిషన్ పూర్తి ప్రక్షాళన తరువాతనే గ్రూప్-1, ఇతర పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# కిరణ్ రెడ్డి అండర్ గ్రౌండ్ వర్క్..?

**తిరుపతి:**



ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరినా ఆయన ఏ పనీ చేయలేదు. ఏ పదవీ తీసుకోలేదు. ఆయన అంగీకరించి ఉంటే ఏపీ పీసీసీ చీఫ్ పోస్ట్ ఇచ్చి ఉండేవాళ్లు. కానీ ఆయన తీసుకోలేదు. ఇటీవల బీజేపీలో చేరారు. చేరగానే కర్ణాటక సహా తెలంగాణలోనూ కీలక పాత్ర పోషిస్తారని చెప్పుకున్నారు. కానీ ఆయన సైలెంట్ గా ఉండిపోయారు. పార్టీ హైకమాండ్ కూడా ఆయన ఫలానా పని చేయాలని చెప్పడం లేదు. ఏప్రిల్ 7న బీజేపీలో చేరినప్పటి నుంచి కిరణ్ కుమార్ రెడ్డి ఒక సారి కూడా పార్టీ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఇప్పుడు మాత్రం అంత వేగాన్ని ప్రదర్శించలేకపోతున్నారు. స్పీకర్ గా పనిచేసినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆఖరి ముఖ్యమంత్రిగా ఉన్నా రాజకీయాల్లో ఆయన భారీ పలుకుబడి సాధించలేక పోయారు. సొంత పార్టీ పెట్టి ఆరిపో యారే తప్ప ఒక వెలుగు వెలగలేదు. కిరణ్ కుమార్ రెడ్డిని ఇటీవల కొందరు ఏపీ బీజేపీ నేతలు కలిశారు. వారిని సాదరంగా ఆహ్వానించిన కిరణ్ పార్టీ విషయాలు మాత్రం ప్రస్తావించలేదని అంటున్నారు. ఏపీలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కిరణ్ సలహాలు తీసుకున్నామని సోము వీర్రాజు మీడియాకు చెప్పారు. కిరణ్ దగ్గర పార్టీ బలోపేతానికి సంబంధించి మంచి కార్యాచరణ ఉందని. ఆయన మార్గ నిర్దేశంలో పనిచేస్తామని సోమ వీర్రాజు చెప్పారు. పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నడుచుకుంటానని ఏపీ తెలంగాణ ఎక్కడ పనిచేయమన్నా చేస్తానని కిరణ్ ప్రకటించారు. అయితే భారతీయ జనతా పార్టీలో చేరిన కిరణ్ కుమార్ రెడ్డి ఏపీ బీజేపీ బలోపేతం కోసం అప్పుడే గ్రౌండ్ వర్క్ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో ఏపీలో ఆయన అనుచరులు ఎక్కువ మంది ఉన్నారు. అయితే జైసమై క్యాంధ్ర పార్టీ వైఫల్యం తర్వాత రాజకీయ భవిష్యత్ కోసం ఎక్కువ మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. కొంత మంది సొంత కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వారందరూ మళ్లీ కిరణ్ కుమార్ రెడ్డితో టచ్‌లోకి వస్తున్నట్లుగా తెలుస్తోంది. కిరణ్ మధ్యవర్తిత్వంతో ఒకే సారి భారీగా చేరికల కోసం ప్లాన్ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కొంత మంది మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నాయకత్వం కూడా కిరణ్ కుమార్ రెడ్డికి పూర్తి స్థాయిలో చేరికల విషయంలో స్వేచ్ఛ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ అధ్యక్షుడ్ని మార్చారు. ఏ మాత్రం ప్రజల్లో పలుకుబడి లేని నేతను నియమించడంతో గతంలో ప్రజాప్రతినిధులుగా గెల్చిన వారు అసంతృప్తికి గురయ్యారు బహిరంగంగానే తమ వ్యతిరేకతను తెలిపారు. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల అక్కడే ఉండిపోయారు. ఒక్కొక్కరుగా కాకుండా పెద్ద ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విషయంలో మంచి ముహూర్తం చూసుకుని చేరికల కార్యక్రమాలను ఖరారు చేసే అవకాశం ఉంది. కిరణ్ కుమార్ రెడ్డికి బీజేపీ హైకమాండ్ గుర్తింపు ఇస్తోందన్న అభిప్రాయం కలిగితే ఎక్కువ మంది చేరే అవకాశం ఉంది. అందు కోసం ఓ పదవిని ప్రకటించాలన్న వాదన వినిపిస్తోంది.

# కుప్పంలో టీడీపీ వ్యూహాత్మకంగా అడుగులు

**తిరుపతి :**

కుప్పం.. ఏపీ రాజకీయాల్లో కీలక నియోజక వర్గం. టీడీపీ అధినేత చంద్రబాబు వరుస విజయాలతో అసెంబ్లీకి ఎన్నికవుతున్న కుప్పంలో 2019 ఎన్నికల తర్వాత వైసీపీ దూకుడు పెంచడం సైకిల్‌ను ఇబ్బంది పెట్టిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చంద్రబాబును కూడా కలవరం పెట్టించాయి. 1989 నుంచి ఎమ్మెల్యేగా పట్టం కడుతున్న కుప్పం ఓటర్ల కోపం ఎవరిపైనని తెలుసుకునేందుకు చంద్రబాబు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీపై పోస్టు మార్టం నిర్వహించారు. కింది స్థాయి నాయకుల్లో ఉన్న అసంతృప్తి, పార్టీలో పాతుకుపోయిన కొందరు మండలానికో నేత డిక్టేటర్లుగా మారిపోయారని గుర్తించిన చంద్రబాబు నష్టనివారణ చర్యలు చేపట్టారు. కొందరి చేతిలోనే పార్టీ వ్యవహారాలు నడుస్తూ రావడంతో అక్కడ జరిగిన పొరపాట్లను గుర్తించే లోపే కుప్పం నియోజకవర్గంలో గత మూడేళ్లలో జరిగిన అన్ని ఎన్నికల్లో టీడీపీకి అధికార వైసీపీ షాకల మీద షాక్‌లను ఇచ్చింది. పంచాయితీ ఎన్నికల్లో, పరిషత్ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోనూ కుప్పం నియోజక వర్గంలో క్లీన్ స్వీప్ చేయడంతో టీడీపీ ఢీలా పడింది. చంద్రబాబు పని అయిపోయిందన్న ప్రచారాన్ని వైసీపీ రాష్ట్రమంతా విపించేలా చేసింది. వై నాట్ 175 అంటూ ఏకంగా సీఎం నుంచి ఆ నినాదాన్ని వినిపించిన వైసీపీ.. కుప్పంలో జై జగన్ నినాదం మారుమోగేలా చేసింది. దీంతో ఒకానొక సందర్భంలో కుప్పంలో టీడీపీ డిఫెన్స్‌లో పడిపోయిందన్న టాక్ రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపించింది. దీంతో అలెర్ట్ అయిన చంద్రబాబు కుప్పం పార్టీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. 2019 ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాత వచ్చిన లోకల్ రిజల్ట్స్ ను టిడిపి జీర్ణించుకోలేకపోతోంది. 2024 ఎన్నికలను టార్గెట్ గా పెట్టుకున్న టిడిపి పార్టీ కేడర్ ను సిద్ధం చేసేందుకు పక్కా ప్లాన్ ను ఇంప్లిమెంట్ చేస్తోంది. లక్ష ఓట్ల మెజార్టీయే కుప్పంలో టిడిపి లక్ష్యంగా పనిచేస్తోంది. ఇందులో భాగంగానే గత మార్చిలో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో తూర్పు రాయలసీమ నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన కంచర్ల శ్రీకాంత్ కు కుప్పం బాధ్యతలను అప్పగించింది. ఎమ్మెల్యేగా చంద్రబాబు కొనసాగుతున్నా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కుప్పంకు అందుబాటులో ఉండని పరిస్థితులతో కంచర్ల శ్రీకాంత్ ను కుప్పం కేడర్ కు అందుబాటులో ఉంచడంతో పాటు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రొటోకాల్ అవకాశం కూడా దక్కేలా చేసింది. కుప్పం మున్సిపాలిటీలో కో ఆప్షన్ మెంబర్ స్థానిక టీడీపీ ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్ కు చోటు దక్కడం వల్ల కుప్పంలో అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, అభివృద్ధిపై నిలదీసేందుకు సమయం దొరుకుతుందన్న భావనలో టీడీపీ ఉంది. ఇందులో భాగంగానే స్టేట్ లెజిస్లేచర్ సెక్రెటరీ రామాచార్యుల ఆదేశాలు, జీఏడీ నుంచి ప్రొటోకాల్ కల్పిస్తూ ఉత్తర్వులు కూడా జిల్లా యంత్రాంగానికి చేరాయి. ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు అధికార యంత్రాంగంపై పట్టుకోసం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు పట్టం కట్టిన టీడీపీ హైకమాండ్ వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తోంది. మరోవైపు కుప్పం టీడీపీలోని సీనియర్లతో విసిగి పోయిన కేడర్ కు కొత్త నాయకుడిని పరిచయం చేయడం ద్వారా ద్వితీయ శ్రేణి నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తగ్గించే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే టీడీపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుప్పంకు మకాం మార్చేలా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఒకవైపు పార్టీలోని సీనియర్లకు చెక్ పెట్టి యువతను పార్టీ దగ్గరకు చేరదీసేందుకు దోహదపడుతుందని కొందరు టీడీపీ నియోజకవర్గ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. కుప్పంలో పార్టీని బలోపేతం చేసే స్ట్రాటజీలో భాగంగా పార్టీ అధి నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తాయని ధీమా వ్యక్తంచేస్తున్నారు.

# వైభవంగా నీటి దినోత్సవం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**జయశంకర్ భూపాలపల్లి**



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగాఈ నెల 7 వ తేదీన అన్నారం బ్యారేజ్ వద్ద నిర్వహించే నీటి దినోత్సవం కార్యక్రమాన్నీ అంగ రంగ వైభవంగా నిర్వహిచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు సోమవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి అన్నారం బ్యారేజ్ సందర్శించారు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహించే స్థలాన్ని పరిశీలించి జిల్లా నలుమూలల నుండి జన సమీకరణ చేయాలని కార్యక్రమానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,ఎం ఎల్ ఏ లు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ జిల్లా అధికారులు, మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని కలెక్టర్ అన్నారు కార్యక్రమంలో సినీ గాయకురాలు మంగ్లీ, మరియు జానపద కళాకారులు, ప్రేరిణి నృత్యం,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుంది కాబట్టి వచ్చిన గెస్ట్ లకు అధికారులకు ప్రజలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ అధికారులు బ్యారేజ్ కి ఇరు వైపులా లైటింగ్ తో అలంకరించాలి అని అధికారులను ఆదేశించారు పార్కింగ్, మరియు బ్యారేజ్ లో నీరు కనబడేలా సెల్ఫీ వ్యూను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమానికి సుమారు ఏడు వందల నుండి ఎనమిది వందల వరకు జనం హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఈ ఎన్ సి,వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఈవెంట్ మేనేజర్, రవి, ఈ ఈ యాదగిరి, ఇరిగేషన్ డి ఈ లు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి చిన్నారులు మృతి

**గద్వాల**
జోగులాంబ గద్వాల జిల్లా పల్లెపాడు విషాదం చోటుచేసుకుంది... గ్రామ శివారులోని కృష్ణానదిలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు మృతి చెందారు...వీరంతా ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన వారిని తెలిసింది. వివాహ శుభకార్య నిమిత్తం మానవపాడు మండలం బోరువెల్లి గ్రామానికి రెండు రోజుల క్రితం కుటుంబ సమేతంగా బంధువులతో కలిసి మెలిసి గడిపారు. కృష్ణా నదిలో స్నానం చేయాలని సమీపంలోని పల్లెపాడు శివారులో ఉన్న కృష్ణానదికి వెళ్లారు. ఐదు మంది చిన్నారులు వెళ్ళగా నలుగురు కృష్ణా నదిలో మునిగిపోయారు. ఓ చిన్నారి మాత్రం ఒడ్డునకు చేరింది.మృతులంతా ఒకే కుటుం బానికి చెందినవాళ్ళు కావడంతో విషాదంలో అలముకుంది

## పేరుపాలెం బీచ్ లో స్వచ్ఛ భారత్

**నరసాపురం**
ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ,, ఎస్పీ రవి ప్రకాష్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మొగల్తూరు మండలం పేరు పాలెం బీచ్ లో స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. వివిధ శాఖల సిబ్బందితో కలిసి బీచ్ లో సుమారు ఐదు కిలోమీటర్ల మేర చెత్తాచెదారాన్ని క్లీన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించగలమన్నారు

## కేసీఆర్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత లేదు

**హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తుంది. ప్రజలు ఏం సంతోషంగా ఉన్నారని ఉత్సవాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ప్రశ్నించారు. పేపర్ లీకేజీ ని పక్కదారి పట్టిస్తున్నారు. కాంగ్రెస్ ఎం తప్పు చేసిందని బంగాళాఖాతంలో కలపాలని కేసీఆర్ అంటున్నారు. బిఆర్ఎస్, బీజేపీ ఒక్కటి అయ్యి కాంగ్రెస్ ను అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ధరణి వలన రైతుల ఇబ్బందులను సీఎం కేసీఆర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి. వి.ఆర్.ఓ వ్యవస్థను తీసివేసి కేసీఆర్ రెవిన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. తెలంగాణలో మహిళలపై దాడులు జరుగుతున్నాయి. కేసీఆర్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత లేదని ఆమె ఆరోపించారు.

## సప్త గోదావరి పూడికతీత ప్రారంభం

**ఏలూరు**
దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయం సప్త గోదావరి ప్రాంతాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. సప్తగోదావరిలో పూడికతీత పనులను మంత్రి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాఖపట్నం**
విశాఖలో ఘనంగా ప్రపం చ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిం చారు.రుషికొండలో జరిగిన దినోత్సవం లో జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎం సీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జూ అధికారులు పాల్గోన్నారు.అటవీశాఖ, ఇందిరాగాంధీ జూ పార్క్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈకో వైజాగ్ అనే కార్యక్రమాన్ని జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించామని,ఐదు ప్రధాన అంశాల అజెండాతో ఈకొ వైజాగ్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని చెప్పా రు.వైజాగ్ లో నో ప్లాస్టిక్ అనే అంశంపై అవగాహన సదస్సులను కూడా నిర్వ హిస్తున్నామని చెప్పారు.

## అమిత్ షా సభ ను విజయవంతం చెయ్యండి -మాజీ ఎమ్మెల్సీ పిలుపు

**గాజువాక**
ఈ నెల 8 వ తేదీన విశాఖ లో జరగబోయే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభ ను విజయ వంతం చెయ్యాని మాజీ ఎమ్మెల్సీ, బీజే పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ కోరారు.విశాఖ జిల్లా గాజువాకలో మాట్లాడుతూ దేశ ప్రధాని తొమ్మిది ఏళ్ల పాలన లో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని ఎక్కడ ఒక్క అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నార న్నారు. అలాగే దేశం లో అనేక సంస్కరణ లు చేపట్టారని అనేక సంక్షేమ పథకాలును కూడా ప్రవేశపెట్టారని మహిళ లకు పెద్ద పీట వేసి వారికీ ఉన్నత స్థాయి కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కి కూడా బీజేపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్ట్ లు, పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని చెప్పారు.

## పర్యావరణం కాపాడడం మనందరి బాధ్యత

**అనకాపల్లి**
ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి ఆధ్వర్యంలో బొజ్జన్న కొండ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పేరుపై రచ్చ

**అనంతపురం:**

అనంతపురంలోని క్లాక్ టవర్ దగ్గర నిర్మించిన ఫ్లైఓవర్ పేరుపై రచ్చ జరుగుతోంది. దాదాపు 312 కోట్ల రూపాయలతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి కొద్ది రోజుల క్రితమే ప్రారంభమైంది. పట్టణ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇప్పుడు చిక్కంతా పేరుపైనే. ఆ ఫ్లై ఓవర్‌కు ఏం పేరు పెట్టాలా అనేదానిపై పెద్ద దుమారమే చెలరేగుతోంది. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఫ్లైఓవర్ నిర్మించారు కాబట్టి క్లాక్ టవర్ ఫ్లైఓవర్‌కు శ్రీకృష్ణదేవరాయల పేరు పెట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. శ్రీకృష్ణదేవరాయలు రాయలసీమ ప్రాంతాన్ని పరిపాలించారు కాబట్టి ఆయన పేరు పెట్టడమే కరెక్ట్ అంటున్నారు బీజేపీ నాయకులు. ఇక ఇటు క్లాక్ టవర్ ఫ్లైఓవర్ కు ఎన్టీఆర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తోంది టీడీపీ అనంతపురం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ముఖ్యమంత్రి అయిన ఎన్టీ రామారావు పేరును పెట్టడం సరైనది అంటున్నారు టీడీపీ లీడర్లు. ఇక సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు తరిమెల నాగిరెడ్డి పేరు పెట్టాలని ఏకంగా ముఖ్యమంత్రికి లేఖ రాశారు. మరి కొంతమంది కొత్త ఫ్లైఓవర్‌కు నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. మొత్తంగా క్లాక్ టవర్ ఫ్లైఓవర్ పేరుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఏం పేరు పెట్టాలని తర్జనభర్జన పడుతున్నారు. ఎవరికి వారు పేర్లు సూచిస్తుండడంతో ఫ్లైఓవర్ పేరుపై పెను వివాదమే చెలరేగుతుంది. ఇక అనంతపురం పట్టణ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఫ్లైఓవర్ కి ఏం పేరు పెట్టాలనే దానిపై ఒక క్లారిటీ ఇవ్వకపోయినప్పటికీ సీఎం జగన్‌కి మాత్రం ఓ పేరు సూచించినట్లు తెలుస్తోంది. మరి సీఎం జగన్ మనసులో ఏముందో వేచి చూడాలి.

# ఖమ్మంలో మెడికో ఆత్మహత్య

**ఖమ్మం :**

తెలంగాణలో మరో వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కేఎంసీ పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య ఘటన మరువక ముందే వరంగల్ జిల్లాకు చెందిన మరో మెడికో ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. ఖమ్మం జిల్లాలో మెడికో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. మమతా మెడికల్ కాలేజీకి చెందిన సముద్రాల మానసవరంగల్ జిల్లాకు చెందిన సముద్రాల మానస ఖమ్మంలో మమతా మెడికల్ కాలేజీలో బీడీఎస్ నాలుగో సంవత్సరం చదువుతోంది. కాలేజీకి సమీపంలో ఉన్న హాస్టల్ లో ఉంటూ కాలేజీకి వెళ్తోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి హాస్టల్ గదిలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది మానస. ఇది గమనించి విద్యార్థినులు హాస్టర్ నిర్వాహకులకు చెప్పారు. వారు మానస గది తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లే సమయానికే జరగకూడదని నష్టం జరిగిపోయింది. మంటల్లో కాలిపోయి మానస చనిపోయినట్లు నిర్ధారించారు. హాస్టల్ నిర్వాహకుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు మెడికో విద్యార్థిని మానస ఓ పెట్రోల్ బంకుకు వెళ్లింది. పెట్రోల్ బంక్ లో మానస పెట్రోల్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజీ పరిశీలించగా పోలీసులకు ఈ విషయం తెలిసింది. వైద్య విద్యార్థిని మానస స్వస్థలం వరంగల్ కాగా, ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో వరంగల్ జిల్లాకే చెందిన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక తానే పాయిజన్ ఇంజక్షన్ తీసుకుని బలవన్మరణానికి పాల్పడింది ప్రీతి. తొలుత అపస్మారక స్థితిలో గమనించిన తోటి విద్యార్థినులు మేనేజ్ మెంట్ కు సమాచారం అందించగా.. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. పాయిజన్ ఇంజక్షన్ తీసుకున్న తరువాత నాలుగైదు రోజులు చికిత్స పొందిన ప్రీతి చివరకు బ్రెయిన్ డెడ్ అయింది. చివరగా ప్రీతి చనిపోయినట్లు ఆసుపత్రి ప్రకటించింది.

# సీఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు

**పోలవరం,**



పోలవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటుచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆదివారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. 6వ తేదీ ఉదయం 10. 20 ని.లకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు చేరుకుంటారని, ప్రజాప్రతినిధులను కలుసుకున్న అనంతరం, ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ లో పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలుకు చేరుకొని, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారన్నారు. ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు పరిశీలించే ప్రాంతాలలో ప్రాజెక్ట్ నిర్మాణ పనుల ప్రగతికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలనీ జలవనరుల శాఖ అధికారులను జేసీ ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు కార్యక్రమాలు పాల్గొనే ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేయాలనీ, వేసవి దృష్ట్యా ఆయా ప్రదేశాలలో టెంట్లు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనీ, ప్రముఖులు కూర్చునేందుకు వీలుగా టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలలో విస్తృతమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, అసిస్టెంట్ కలెక్టర్ లు అపూర్వ భరత్ , శ్రీపూజ, ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ సుధాకరబాబు, ఆర్డీఓ లు కె. పెంచెల్ కిశోర్, ఝాన్సీరాణి, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, తహసీల్దార్ సుమతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాద మృతులకు ఏఐఎస్ఎఫ్ సభ్యుల ఘన నివాళి

**విశాఖపట్నం**

ఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి విశా ఖలో ఏఐఎస్ఎఫ్ సభ్యులు నివాళి అర్పించారు.రైల్వే శాఖకు సాంకేతికం గా అభివృద్ధి చేస్తున్నామని అధికారు లు చెబుతుంటే జరుగుతున్న ప్రమా దాలకు ఎవరు భాద్యులంటూ ఏఐ ఎస్ఎఫ్ సభ్యులు ప్రశ్నించారు.రైల్వే స్టేషన్ వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులు కొలుకోవాలని ఆకాక్షించారు.కేంద్రప్రభుత్వం, రైల్వే శాఖలో,రైల్వే ప్రమాద నిరోధక వ్యవస్థ ద్వారా 2022లో సుమారు 400 కోట్లు ఖర్చుపెట్టి కవచ్ వ్యవస్థ ఆటోమెటిక్ బ్రేక్ సిస్టమ్ ను అందుబాటులోకి తీసు కొచ్చినా ప్రమాదాలు అరికట్టలేకపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేలా చూడాల్సిన కేంధ్ర ప్రభుత్వం విఫలమైందని,ఈ ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి భాద్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

# పల్లెల్లో ఉప పోరుకు సిద్ధం?

**జూలైలో నిర్వహించేందుకు కసరత్తు**

**ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం**

**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో మరోమారు ఎన్నికల నగారా మోగనుంది. పంచాయతీ, పరిషత్‌లకు ఉప ఎన్నికల నిర్వహణ కు మార్గం సుగమమైంది. జూలైలో ఉప ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. జిల్లాలో వివిధ కారణాల వల్ల ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ స్థానా లకు ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మూడేళ్లుగా ఆయా స్థానాలు ఖాళీగా ఉండడంతో ప్రజలు సమస్యలను ఎదుర్కొవడంతోపాటు, అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగు తోంది. ప్రస్తుతం పల్లెల్లో ఉప పోరుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**వివిధ కారణాలతో ఖాళీ**

సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ పదవుల్లో ఉన్న వారు చనిపోవ డం, సస్పెన్షన్, రాజీనామాలు చేయడం వంటి కారణాలతో అక్కడక్కడా స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటికి మళ్లీ ఎలక్షన్ కమిషన్ ఎన్నికలను నిర్వహించాలని రెండేళ్ల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఓటరు లిస్టు, అభ్యంతరాల స్వీకరణ ప నులు పూర్తి చేశారు. కరోనా కారణంగా ఎన్నికలను వాయిదా వేయాల్సి వచ్చింది. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల పరిమితి వచ్చే సంవత్సరంతో ముగియనుంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయనుండడంతో జిల్లాలో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది.జిల్లాలో 311 గ్రామ పంచాయతీలకు గాను 2,730 వార్డులు ఉన్నా యి. అందులో 2019లో 308 పంచాయతీల్లోని 2,706 వార్డులకు ఎన్ని కలు నిర్వహించారు. ఇందులో వివిధ కారణాలతో పలు స్థానాలు ఖాళీ కాగా, కొన్ని పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించలేదు. ఖాళీ స్థానాల తోపాటు, గతంలో ఎన్నికలు నిర్వహించని వాటిలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై అధికారులు దృష్టి సారించారు. ముందుగా ఓటరు జాబితాకు షెడ్యూల్ విడుదల చేసి తాజా జాబితాను రూపొందించనున్నారు. ఎన్ని కల నిర్వహణకు అవసర మైన పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తున్నారు. బ్యా లెట్ బాక్సులు, ఇతర సామగ్రి సిద్ధం చేస్తున్నారు. రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని నియమించే పనులు చేపడుతున్నారు. ఎన్నికలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు టీ–పోల్‌లో నమోదు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఖాళీ స్థానాలు ఇవే..**

జిల్లాలో మొత్తం 311 పంచాయతీలకు గాను 367 వార్డులు, 9 సర్పంచ్, 2 ఎంపీటీసీ స్థానాలు ఖాళీఉన్నాయి. సర్పంచ్ స్థానాలకు సంబంధించి దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్, వందూరుగూడ, గూడెం, కోటపల్లి మండలం కొల్లూరు, సిర్సా, తాండూరు మండలం తాం డూరు, కన్నెపల్లి మండలం సాలిగాం, కాసిపేట మండలం ధర్మారావు పేట, వేమనపనల్లి మండలం రాజారాం స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మందమర్రి మండలం చిర్రకుంట, భీమారం మండలం మద్దికల్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. చిర్రకుంట ఎంపీటీసీ ఆరిఫ్ విద్యుదాఘాతంతో మృతి చెందగా, మద్దికల్ ఎంపీటీసీ జ్ఞానంపెల్లి సమ్మయ్య సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈయన సర్పంచ్‌గా పోటీ చేసిన సందర్భంలో ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు ఖర్చులు సమర్పించనందున ఎంపీటీసీగా ఉన్న ఆయనపై వేటు పడింది. ఆయన మండల వైస్ ఎంపీపీగా కూడా ఉన్నారు. దీంతో ఈ రెండు స్థానాల్లో మళ్లీ ఎన్నికలు జరుగనున్నాయి..

# ముందుకు సాగని విభజన సమస్యలు

**హైదరాబాద్ :**

ఉమ్మడి రాష్ట్రం విడిపోయి 9 ఏళ్లు గడించింది. పదో ఏట అడుగు పెట్టింది. విభజన సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారయ్యాయి. ఈ 9 ఏళ్ల కాలంలో... తెలంగాణ, ఏపీ ప్రభుత్వం మధ్య 29 సార్లు మీటింగ్స్ జరిగినప్పటికీ.. పరిష్కారం మాత్రం దొరకలేదు. ఏపీ పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9 ,10లో ఉన్న సమస్యలు ఇంకా అలాగే పెండింగ్ లో ఉన్నాయి.

**1. ఢిల్లీలోని ఏపీ భవన్..!**

విభజన తరువాత ఏపీ భవన్ రెండు బ్లాక్లులుగా విడగొట్టారు. ఏపీకి 8.7 ఎకరాలకు.... తెలంగాణకు 4.38 ఎకరాలు వచ్చాయి. మె?త్తంగా..1703 కోట్ల విలువైన ఆస్తులు ఏపీకీ.. 1614 కోట్ల విలువైన ఆస్తులు తెలంగాణకు వచ్చాయి. ఐతే.. ఇప్పుడు ఏపీ భవన్ మె?త్తం తమకే హ్యాండోవర్ చేయాలని తెలంగాణ సర్కార్ అడుగుతోంది. కావాలంటే వేరే చోట స్థలం, మార్కెట్ రేట్ ను బట్టి డబ్బులు చెల్లిస్తామని చెబుతోంది. హైదరాబాద్ హస్ కు పక్కనే ఇది ఉండటంతో ఎమోషన్ లా బాండింగ్ ఉందని తెలంగాణ సర్కార్ చెబుతోంది. ఏపీ సర్కార్ మాత్రం దీనికి ఒప్పుకోవట్లేదు.

**2. నదీ జలాల్లో వాటా...!**

విభజన అనంతరం 2015లో కృష్ణ , గోదావరి జలాల్లో తెలంగాణకు 34 శాతం వాటా.. ఏపీకి 66 శాతం వాటాగా జలాలు పంచుకోవాలని కేంద్ర జలమంత్రిత్వశాఖ సూచించింది. దీనికి రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి. ఐతే..దీనిని తప్పకుండా ప్రతిసంవత్సరం సమీక్షించాలని కేంద్రం స్పష్టం చేసింది. కానీ, ఇప్పటికీ అదే వాటా కొనసాగుతుండటంతో నీళ్లలో సమాన వాటా కావాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2014లో ఇద్దరు చంద్రులు ముఖ్యమంత్రలయ్యాక... వారి మధ్య రాజకీయ వైరం.. విభజన చట్టంలో సమస్యలపై పడింది. 2019లో ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక.. సీఎం కేసీఆర్ –జగన్ మధ్య మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. పలుమార్లు విభజన సమస్యలపై మాట్లాడుకున్నారు కూడా. ముఖ్యంగా గోదావరి నదిపై కట్టే ప్రాజెక్టులు, గోదావరి నీళ్లలో వాటా గురించి చర్చ జరిగింది. ఇలా చర్చలు నడుస్తుండగానే.. మే 2020 లో కృష్ణానదిపై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద నది జలాలను మళ్లించేందుకు జగన్ సర్కార్ ఆదేశాలు ఇచ్చింది. మరోవైపు..పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కు వ్యతిరేకంగా కేసులు వేసింది. దీంతో... కేసీఆర్, జగన్ సర్కార్ కు మధ్య దూరం పెరిగింది.

**3.నిధుల్లో వాటా..!**

ఉమ్మడి ఆస్తులు ప్రధానంగా హైదరాబాద్ లోనే ఉన్నాయి. పునర్విభజన చట్టం కింద ఉమ్మడి సంస్థలు సుమారు 245 సంస్థలు ఉన్నాయి. వాటి విలువ దాదాపుగా లక్ష 42వే ల కోట్లు ఉంటుంది. ఐతే వీటన్నింటీని ఒకేసారి విభజించాలని ఏపీ సర్కార్ డిమాండ్ చేస్తోంది. అది కూడా జనాభా ప్రతిపాదికన. అలా ఐతే..ఏపీలో జనాలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఏపీకే ఎక్కువ వాటా వెళ్తుందని తెలంగాణ సర్కార్ అడ్డుపడుతోంది. అలాగే, డెక్కన్ ఇన్ ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ – ఆఎఒలో 5వేల కోట్ల షేర్, ం౹ఖూఈఅ కింద ఉన్న 238 ఏకరాల ల్యాండ్ ఏపీ అడుగుతోంది. ఐతే..!ఉమ్మడిగా బ్యాంకుల్లో నిల్వ ఉన్న రిజర్వుల్లో వాటా అడగండి తప్పా మిగతా ఆస్తుల్ని కాదని వాదిస్తోంది. ఎందుకంటే.. తెలంగాణ భూభాగంలో ఉన్న ఆస్తులు.. తమకే చెందుతున్నాయని టీఎస్ సర్కార్ చెబుతోంది.

**4. కరెంట్ కష్టాలు..!**

2014 జూన్ 2న రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత.. తెలంగాణకు అధిక విద్యుత్ డిమాండ్ ఉండటంతో.. కొంత శాతం కరెంట్ ను ఏపీ ప్రభుత్వం 3 ఏళ్లపాటు సరఫరా చేసింది. అంటే..2017 జూన్ 10 వరకు. ఐతే.. వీటి డబ్బులు తెలంగాణ సర్కార్ చెల్లించట్లేదు. దీంతో.. తెలంగాణ సర్కార్ ఏపీ ప్రభుత్వానికి సుమారు 6వేల750కిపైగా కోట్లు చెల్లించాలని కేంద్ర విద్యుత్ శాఖ 2022 ఆగస్టులో సూచించింది. ఐతే.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం దీనిపై హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత.. బయటి మార్కెట్ నుంచి కరెంట్ కొనుగోలుకుసుమారు 4వేల 740 కోట్లు తెలంగాణ సర్కార్ ఖర్చు చేసింది. అలాగే, ప్రస్తుతం కేంద్రం కట్టాలని ఆదేశించినవి కాకుండానే ఏపీ నుంచి తమకు 12 వేల 490 కోట్లు రావాలని తెలంగాణ వాదిస్తోంది.ఇలా..ప్రధాన సమస్యలన్ని అలాగే మిగిలాయి.

**ఫైనల్ చెప్పేదేంటంటే..!**

తొండో బొండో.. తేల్చేసుకుందామని ఏపీ సర్కార్ భావించట్లేదు. నయానో బయానో ఇచ్చేసి క్లియర్ చేసుకుందామని తెలంగాణ ప్రభుత్వం అనుకోవట్లేదు. అందుకే..9 ఏళ్లు గడుస్తున్నా ఈ లోల్లి తేలట్లేదు.

# మూడో కూటమికి చాన్స్ లేదన్న కేటీఆర్

**హైదరాబాద్ :**



దేశంలో మూడో.. నాలుగో ఫ్రంట్‌కు ఉనికి లేదు " అని భారత రాష్ట్ర సమితి తేల్చేసింది. బీజేపీకి ప్రత్యామ్నాయం ఉండాల్సిందేనని ఫెడరల్ ఫ్రంట్ కోసం ప్రయత్నించి.. నేరుగా జాతీయ పార్టీపెట్టిన కేసీఆర్ మూడో కూటమికి చవన్స్ లేదని ప్రకటించడం ఆశ్చర్యకరమే. జూన్12 వ తేదీన పాట్నాలో విపక్షాల సమావేశం జరుగుతోంది. గతంలో కేసీఆర్ కలిసిన..కేసీఆర్‌ను కలిసిన వాళ్లంతా హాజరవుతున్నారు. కానీ కేసీఆర్ మాత్రం వెళ్లడం లేదు. వచ్చే ఎన్నికలకు ముందు ఇది అత్యంత కీలకమైన సమావేశంగా .. విపక్ష కూటమి ఐక్యతను తెలిపే సమావేశం గా చెబుతున్నా.. కేసీఆర్ మాత్రం సైలెంట్ గా ఉండిపోవాలని నిర్ణయించుకున్నారు. దానికి కారణంగా మూడో కూటమికి ఉనికి లేదనే కారణం చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎక్కబోతున్నామని కేసీఆర్ చాలా సార్లు ధీమాగా చెప్పారు. భారతీయ జనతా పార్టీని ముఖ్యంగా నరేంద్రమోదీని మరోసారి ప్రధాని కాకుండా అడ్డుకోవాలన్న లక్ష్యంతో పట్నాలో పన్నెండో తేదీన సమావేశం అవుతున్నాయి. విపక్షాల ఐక్యను దేశ ప్రజల ముందు ఉంచడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉంటామనుకున్న ప్రతి పార్టీ ఈ సమావేశానికి వెళ్తోంది. కానీ బీజేపీపై భీకర యుద్ధం ప్రకటించిన బీఆర్ఎస్ మాత్రం వెళ్లడం లేదు. దేశంలో మూడో ప్రత్యామ్నాయం అవసరం ఉందని.. ఫెడరల్ ఫ్రంట్ పెడతానని దేశవ్యాప్తంగా తిరిగిన నేత కేసీఆర్. వర్కవుట్ కాకపోవడంతో కాంగ్రెస్, బీజేపీకు ప్రత్యామ్నాయంగా మరో వేదిక ఉండాలని తన పార్టీ పేరుతో భారత రాష్ట్ర సమితిగా మార్చేశారు. కానీ ఇప్పుడు కేటీఆర్ అనూహ్యంగా మూడో ప్రత్యామ్నాయం లేదన్నట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. బీజేపీని గద్దె దించాలన్సిందేనన్న లక్ష్యంతో కేసీఆర్ తన పార్టీని బీ?ర్ఎస్ గా మార్చారు. తర్వాత రాష్ట్రపతి ఎన్నికల్లో భారీ ట్విస్ట్ ఇవ్వడానికి చేయాల్సినదంతా చేశారు. బీజేపీ నిలబెట్టిన అభ్యర్థి సునాయసంగా గెలుస్తారని తెలిసినా మద్దతు ఇవ్వలేదు. విపక్ష కూటమి అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. అప్పట్నుంచి నెల రోజుల కిందటి వరకూ కేసీఆర్ యుద్ధం చేసినట్లుగానే కనిపించారు. ఇతర పార్టీల నాయ కులకూ అదే భావన కల్పించారు. తాను జాతీయ పార్టీ పెట్టేశానని ఇక విస్తృతంగా ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా తిరిగి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. కానీ ఏపీలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికీ వెళ్లలేదు. ఢిల్లీలో పార్టీ ఆఫీస్ ప్రారంభించిన విషయం కూడా ఎవరికీ తెలియదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బీజేపీతో ఏ మాత్రం లడాయి పెట్టుకోవాలన్న ఆలోచన కేసీఆర్ కు లేదని అంటున్నారు. ఇటీవల కేజ్రీవాల్ తెలంగాణకు వచ్చినప్పుడు బీజేపీ విమర్శించారు.. కానీ అందులోనూ ఎన్నో పరిమితులు పెట్టుకున్నారు. బీజేపీ వైపు నుంచి ఏమైనా రాజీ సంకేతాలు వచ్చాయా లేకపోతే అసలు బీజేపీని రెచ్చగొట్టడం ఎందుకన్న ఉద్దేశంతో ఆయన సైలెంట్ అయ్యారని చెబుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పేరు ఉంది. ఫామ్ హౌస్ కేసులో సీబీఐ విచారణ అంటూ జరిగితే.. సాక్ష్యాలు బయట పెట్టిన కేసీఆర్ ను విచారణ జరపాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఆర్థికపరమన ఎన్నో అవకతవకల విషయంలో కేసీఆర్ కంగారు పడుతున్నారని.. ఇలాంటి సమయంలో బీజేపీతో పెట్టుకోవడం కన్నా సొంత రాష్ట్రంలో కుర్చీ కాపాడుకోవడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని అంటున్నారు. కారణం ఏదైనా కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టిన లక్ష్యానికి చాలా దూరంగా వెళ్తున్నారు. తమ పార్టీని బీఆర్ఎస్ గా మార్చామనే సంగతిని కూడా క్యాడర్ మర్చి పోతున్నారు. తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్లినా ఆయనను ఇతర పార్టీలు నమ్మే అవకాశాలు తక్కువ.

# రైలు ప్రమాదంపై సీబీఐ దర్యాప్తు

**న్యూఢిల్లీ :**

ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోరమండల్ రైలు ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు చేసింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. సీబీఐ సమగ్ర దర్యాప్తుతో ప్రమాదానికి కారణాలు, బాధ్యులెవరో తేలుతుందన్నారు. రైలు ప్రమాదం ఘటనలో ఇప్పటికే 275 మంది ప్రాణాలు కోల్పోగా, 800 మందికి పైగా గాయపడ్డారు. కొందరి డెడ్ బాడీలను గుర్తించి వారి కుటుంబసభ్యులకు అప్పగించగా, 170 నుంచి 180 వరకు డెబ్ బాడీలను గుర్తించలేదని, అవి కుళ్లిపోయే అవకాశం ఉండటంతో గుర్తించడం కష్టమేనని కొందరు అధికారులు భావిస్తున్నారు. శుక్రవారం జరిగిన ఈ రైలు ప్రమాదం ప్రపంచ దేశాలను సైతం కలచివేసింది. మెయిన్ లైన్ లో వెళ్లాల్సిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు లూప్ లైన్ లోకి వచ్చి గూడ్స్ రైలును ఢీకొట్టడంతో కొన్ని బోగీలు పట్టాలు తప్పాయి. ఆ తరువాత హౌరాకు వెళ్తున్న యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ రైలు.. కోరమండల్ బోగీలను ఢీకొట్టడంతో భారీ విషాదంగా మారింది. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, పాయింట్ మెషీన్‌లో చేసిన మార్పు వల్ల రైలు ప్రమాదం జరిగిందని బాలాసోర్ జిల్లాలో ప్రమాద స్థలంలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు.



ఈ కేసు దర్యాప్తును సీబీఐ అప్పగించాలని భావిస్తున్నట్లు అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. రైల్వే బోర్డు తరఫున రైలు ప్రమాదం దర్యాప్తును సీబీఐ చేపట్టాలని సిఫారసు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే ఎవరైనా బయటి వ్యక్తులు స్టేషన్ మాస్టార్ రూములోకి వెళ్లారా అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఈ రైలు ప్రమాదానికి గురైన గూడ్స్ రైలులో ఇనుము ఉన్నందున భారీ సంఖ్యలో ప్రాణనష్టం సంభవించిందని రైల్వే బోర్డు ఆదివారం తెలిపింది. రైల్వే బోర్డు ఆపరేషన్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యుడు జయ వర్మ సిన్హా మాట్లాడుతూ.. గూడ్స్ రైలు పట్టాలు తప్పలేదని స్పష్టం చేశారు. గూడ్స్ ట్రైన్ ఐరన్ తీసుకెళు ్తందని, ఈ రైలును అతివేగంగా దూసుకొచ్చి కోరమండల్ ఎక్స్ ప్రెస్ ఢీకొన్నందున అధిక ప్రభావం చూపిందన్నారు. రైల్వే అధికారులు మరణాల సంఖ్య 288కి చేరుకుందని ప్రకటించారు. కాగా, చనిపోయింది 275 మంది అని, రెండుసార్లు లెక్కించడంతో పొరపాటు జరిగిందని ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ జెనా తెలిపారు. ఒడిశా రైలు ప్రమాదంపై నిపుణులతో కమిటీ వేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మాజీ జడ్జ్ నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాదు. దేశవ్యాప్తంగా అన్ని రూట్‌లలోనూ కవచ్ సిస్టమ్ అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల ప్రాణాలను రక్షించాలని ఇందులో ప్రస్తావించారు. విశాల్ తివారి అనే ఓ న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. కవచ్‌ని తక్షణమే అమలు చేసే విధంగా కేంద్రానికి మార్గదర్శకాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని సుప్రీకోర్టుని విజ్ఞప్తి చేశారు.

# ఎంఐఎం, బిఆర్ఎస్ మధ్య సంబంధాలు బీటలు

**హైదరాబాద్ :**

తెలంగాణలో అధికార బిఆర్ఎస్ పార్టీకి మిత్ర పక్షాల కంటే శత్రు పక్షాలే ఎక్కువవుతున్నాయి. మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల తర్వాత బిఆర్ఎస్ నుంచి వామ పక్షాలు దూరమయ్యాయి. ఏరు దాటకముందు వీర మల్లన్న , ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టుంది బీఆర్ఎస్ అధ్యక్షుడు కెసీఆర్ వ్యవహారం. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని ఓడించడంలో కీలక పాత్ర పోషించిన వామ పక్షాలను బిఆర్ఎస్ గెలిచిన తర్వాత ప్రగతిభవన్ మెట్లు కూడా ఎక్కనియ్యలేదు కెసీఆర్. తొమ్మిదేళ్లు చెట్టపట్టాల్ వేసుకున్న ఎంఐఎంతో ప్రస్తుతం బిఆర్ఎస్ మధ్య సంబంధాలు బీటలు వారాయి. ఆదిలాబాద్, సంఘారెడ్డి బహిరంగ సభల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. యాదాద్రిని డెవలప్ చేసిన కెసీఆర్ హైద్రాబాద్ లో ఇస్లామిక్ సెంటర్ పెట్టలేకపోతు న్నారన్నారు అని ఆరోపించారు. ముస్లింల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎంఐఎం అధినేత తొలిసారి కెసీఆర్ ను బాహాటంగా విమర్శించడం సంచలనం అయ్యింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేస్తున్నప్పటికీ స్వంత రాష్ట్రంలో హైదరాబాద్ పాతబస్తీకే పరిమితమైంది. పాతబస్తీలో మజ్లిస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ తెలంగాణలో ఇతర స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయడానికి ఆసక్తి కనబరిచేది కాదు. ముస్లింలు అత్యధిక జనాభా ఉన్న ప్రాంతాలలో సైతం ఎంఐఎం పోటీ చేసేది కాదు. పైగా బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడానికి ఒవైసీ పాటుపడేవారు. ముస్లింల వోట్లు కాంగ్రెస్ కు పడకుండా కేసీఆర్ జాగ్రత్తలు పడేవారు. అందులో భాగంగా కెసీఆర్ మజ్లిస్ సపోర్ట్ తీసుకున్నారు. ముస్లింల వోట్లు బిఆర్ఎస్ కు పడే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు కెసీఆర్. ఇన్ని రోజులు మజ్లిస్ పార్టీ, బిఆర్ఎస్ మిత్ర పక్షాలుగా ఉండి ప్రస్తుతం శత్రు పక్షాలుగా మారడానికి మజ్లిస్ పార్టీ రహస్య ఎజెండా ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అక్బరుద్దీన్ ఓవైసీ మాత్రమే బిఆర్ఎస్ మీద విరుచుకుపడేవారు. ప్రస్తుతం అసదుద్దీన్ ఒవైసీ విరుచుకుపడుతున్నారు. మజ్లిస్ బీఆర్ ఎస్ సంబంధాలు దెబ్బతినకుండా అసదుద్దీన్ ప్యాచప్ చేసేవారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పోటీ చేసి 50 స్థానాలు కైవసం చేసుకుంటుందని అసదుద్దీన్ ఓవైసీ ప్రకటించిన సంగతి తెలిసిందే. మజ్లిస్ ను బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా కెసీఆర్ మజ్లిస్ కు ఎంఎల్ సీ సీటు కేటాయించారు. కొత్త సచివాలయంలో మసీదు కట్టలేదని, షాదీ ముబారక్ అసలైన లబ్ధి దారులకు అందడం లేదు వంటి ఆరోపణలు చేశారు అసదుద్దీన్. ముస్లింలు ఉన్న ప్రాంతాల్లో మజ్లిస్ పోటీ చేస్తే ఆ పార్టీ మాత్రమే స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమీకరణాలు కొనసాగితే బిఆర్ఎస్ ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో స్థానాలు కోల్పోవడం ఖాయం. ప్రస్తుతం బిఆర్ఎస్ కు ఏ ఒక్క పార్టీ కూడా మిత్ర పక్షం లేకపోవడం ఆసక్తికరంగా మారింది.

# కోటిన్నర మందికి కంటి వెలుగు

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కింద ఇప్పటి వరకు 1.58 కోట్ల మందికి పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కంటి పరీక్ష కార్యక్రమం. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారు. 22,21,494 మందికి రీడింగ్ గ్లాసెస్ అందించారు. అంధత్వ రహిత తెలంగాణ నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం 12,304 గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో కొనసాగుతోంది. ఆగస్టు 15, 2018న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 8 నెలల పాటు కొన సాగింది, ఇందులో 1.50 కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 50 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి 2023 జనవరి 18న రెండవ దశను ప్రారంభించారు. 89 పని దినాలలో 96.21 శాతం మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 100 పనిదినాల లక్ష్యంలో ప్రజలందరికీ కంటి పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు చురుగ్గా పాల్గొంటు న్నారు. బృందాల పనితీరును పర్యవేక్షిం చేందుకు ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిలో నాణ్యత నియంత్రణ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగితే 2 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉందని వైద్యశాఖ అధికారులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టడం గర్వకారణమన్నారు. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించి శిబిరాలను నిర్వహి స్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ముందస్తు ప్రణాళికలు, నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోపాలను సరిదిద్దుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పటిష్టంగా అమలు చేస్తున్నారు. శిబిరాల్లో నమోదైన లెక్కల ప్రకారం అన్ని జిల్లాల్లో కంటి చూపు మందగించే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. వారు దగ్గరగా ఉన్న వస్తువులను చూడలేరు. 40 ఏళ్లు పైబడిన చాలా మంది దగ్గరి దృష్టి లోపంతో శిబిరానికి వస్తుంటారు. అలాంటి వారికి వెంటనే రీడింగ్ గ్లాసెస్ అందజేస్తారు. వీటితో పాటు కంటి సమస్యలతో వస్తున్న పలువురికి విటమిన్ ఎ, డి, బి కాంప్లెక్స్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. 50 ఏళ్లు పైబడిన వారు ఎక్కువగా కంటి శుక్లాలతో బాధ పడుతున్నారని గణాంకాలు చెబుతు న్నాయి. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి సమా చారం అందిస్తున్నామని వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికే శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇతర సమస్య లతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

# రైల్వేలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్

**ముంబై :**

ఇంత టెక్నాలజీ ఉంది. ఇంత నెట్‌వర్క్ ఉంది. అయినా ఇంత ఘోర ప్రమాదం ఎలా జరిగింది..? ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్‌పై అందరి చర్చలూ ఇవే. రైల్వే వ్యవస్థలో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తున్నామని గతంలోనే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కానీ...ఇది ఏ స్థాయిలో అమలవుతోందన్నదే అంతు తేలకుండా ఉంది. అయితే...ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ (ఏఐ)తో ప్రమాదాలు నివారిం చవచ్చా..అన్న డిబేట్ కూడా జరుగు తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. గతంలో ఓ టెక్నికల్ సెమినార్‌కి హాజరైన అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రైల్వేలో భద్రత, ప్రమాణాలు పెంచేందుకు కొత్త సాంకేతికత అందిపుచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. సెంటర్ ఆఫ్ రైల్వే సిస్టమ్ తో పాటు కృత్రి మేధనూ వినియోగించాల్సిన అవసరముందని తేల్చి చెప్పారు. అంతే కాదు. డేటా క్వాంటమ్, డేటా అనలిటిక్స్ లాంటి టెక్నాలజీల అవసరమూ ఉందని అన్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్‌లలో ఏఐ వాడకం పెరుగుతోంది. ఆ స్థాయి ప్రమాణాలు అందుకోవాలంటే భారత్‌లోనూ ఈ టెక్నాలజీ అందుబాటులోకి రావాల్సిందే. ఇండియన్ రైల్వేస్‌లో ఇప్పటికే ఈ టిక్కెటింగ్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది. ఇది కొంత వరకూ ప్రయాణికుల కష్టాల్ని తీర్చింది. దీంతో పాటు ఆర్టిఫిషియలన్ ఇంటిలిజెన్స్ కూడా తోడైతే చాలా విభాగాల్లో అనూహ్య మార్పులు వచ్చే అవకాశాలు లేకపోలేదు. ట్రైన్ ఆపరేషన్స్, టికెట్ బుకింగ్స్‌తో పాటు రైల్వే ప్రాపర్టీస్‌ని కాపాడుకోవడానికి ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగ పడుతుంది. రియల్ టైమ్ డేటాని అనలైజ్ చేయగలిగితే...పాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ లో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇప్పటికే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోంది. ఇండియాలోని ప్రముఖ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్‌పై విస్తృతంగా చర్చలు జరుపుతోంది. ఈ టెక్నాలజీ లన్నింటికీ కలిపి ఓ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌ని నియమించాలన్న ఆలోచన లోనూ ఉంది రైల్వే శాఖ. రోజుకు లక్షలాది మంది దేశం నలుమూలల నుంచి రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ఎలాంటి చిన్న ప్రమాదం జరిగినా ప్రాణ, ఆస్తి నష్టాలు భారీగానే నమోదవుతున్నాయి. ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్‌తో ఈ ప్రమాదాలను నియంత్రించేందుకు అవకాశముంటుంది. అయితే...ఇందుకు డేటా అనలిటిక్స్ కీలకంగా మారనుంది. ఈ డేటా అందుబాటులో ఉంటే...ఉన్నత స్థాయి అధికారులంతా రైళ్లు ఎందుకు ఆలస్యంగా నడుస్తున్నాయో తెలుసుకునేందుకు వీలవుతుంది. వీటితో పాటు బిజీ ట్రాక్స్‌ని మెయింటేన్ చేసేందుకూ మరింత తోడ్పతుంది. ట్రైన్ షెడ్యూల్స్ సరిగ్గా ఉంటే...ఆపరేషనల్ కాస్ట్ కూడా తగ్గిపోతుంది. ఏ రూట్‌లో ఎక్కువగా డిమాండ్ ఉంటోంది..? అన్నది తెలుసుకుని అందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కునేందుకు అవకాశం కలుగుతుంది. వీటన్నింటితో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించొచ్చు. దేశ ప్రజల కోసం ఏం చేయడానికైనా మోదీ సర్కార్ సిద్ధంగా ఉందని గతంలోనే రైల్వేమంత్రి స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ఇప్పటికే స్మార్ట్ కోచ్‌లను అందుబాటులోకి వచ్చాయి. అయితే ఇవి కొన్ని రూట్‌లకు మాత్రమే పరిమితమయ్యాయి. ఈ కోచ్‌లలో సెక్యూరిటీతో పాటు మానిటరింగ్ సిస్టమ్ కూడా ఉంటుంది. ఫలితంగా...ఆయా కోచ్‌ల పరిస్థితేంటి..? ఎక్కడున్నాయి..? ఏమైనా సమస్యలున్నాయా..? లాంటి వివరాలు తెలుసుకునేందుకు వీల వుతుంది. రానున్న రోజుల్లో నెట్‌వర్క్ మొత్తాన్ని ఏఐతో అనుసంధానించే ఆలోచనలో ఉంది కేంద్రం.

# భట్టికి గిరిజన మహిళల ఘనస్వాగతం

**అచ్చంపేట**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 81వ రోజు సోమవారం అచ్చంపేట నియోజకవర్గ గ్రామానికి చేరుకున్న సందర్భంగా లంబాడ మహిళలు తమ బంజారా నృత్యాలతో ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పారు గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దేవమైన ముత్యాలమ్మ ఆలయంలో భట్టి విక్రమార్క, మల్లు రవి గారలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు కొర్ర శంకర్,



కేతావత్తు హనుమంతు నాయక్, బద్రు తదితరులు తమ ఇండ్లకు కరెంటు కనెక్షన్ ఇచ్చి గత ఐదు సంవత్సరాలుగా మీటర్లు బిగించలేదని, కానీ ప్రతి మూడు నెలలకు ఒకసారి 10 నుంచి 12 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండే రెండు బల్బులు ఒక ఫ్యానుకు ఇంత బిల్లు వేస్తే మేము ఎట్లా కట్టాలి? మేము ఎట్లా బతకాలని? బోరున విలపించారు. కేతవతు హనుమంతు నాయక్, కొర్ర శంకర్ ఇద్దరు వారి ఇండ్లకు భట్టి విక్రమార్కని తీసుకువెళ్లి వాళ్ళు వాడుతున్న కరెంటు బల్బులు, ఫ్యాన్లను చూపించారు. మమ్మల్ని కరెంటు అధికారులు చాలా దోపిడీ చేస్తున్నారని ఇది కాకుండా విజిలెన్స్ దారుల పేరిట వచ్చి మీటర్ లేదంటూ భారీ మొత్తంలో ఫైన్లు వేస్తున్నారని మొరపెట్టుకున్నారు. కరెంట్ ఉన్నతాధికారులతో మాట్లాడి మా సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. తప్పనిసరిగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటే ఎస్సీ ఎస్టీలకు వంద ఇంట్లలోపు ఉచిత కరెంటు వస్తుందని వారికి భట్టి విక్రమార్క వివరించారు.

# ఎన్నికల టీమ్ ను సిద్ధం చేస్తున్న సర్కార్

**హైదరాబాద్ :**

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కావాల్సిన ఆఫీసర్ల టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తమకు అనుకూలమైన అధికారులను రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించే పనిలో పడింది. ఇందుకోసం మంత్రి హరీశ్ రావు, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్ లిస్టును రెడీ చేస్తున్నట్టు తెలుస్తున్నది. మూడేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. ఏ అధికారి ఎక్కడ పనిచేస్తున్నారు? అతని సొంత జిల్లా ఏది? ఆ ఆఫీసర్ రూలింగ్ పార్టీపై ఎలా ఉంటారు? అనే అంశాలను బేరీజు వేసుకొని జాబితాను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సహజంగా ఆయన ప్రతి పుట్టిన రోజున ఫ్యామిలీతో కలిసి గడపడం అలవాటు. కానీ శనివారం మాత్రం మధ్యాహ్నం సెక్రటేరియట్‌కు వచ్చిన హరీశ్ రాత్రి వరకు ఆర్వోల నియామకంపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. సీఎం ఆదేశాల మేరకు ఏ అధికారిని ఎక్కడ నియమించాలో సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్‌తో చర్చించినట్టు తెలుస్తున్నది. ఎన్నికల పక్రియలో రిటర్నింగ్ అధికారులు చాలా కీలకం. నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాలు ప్రకటించే వరకు వారు తీసుకునే నిర్ణయాలకు తిరుగుండదు. కేంద్ర ఎన్నికల సంఘం సైతం వీరిచ్చే రిపోర్టుల ఆధారంగానే తుది నిర్ణయాలు తీసుకుంటుంది. చివరికి పోలీసులూ రిటర్నింగ్ ఆఫీసర్ల ఆదేశాలను పాటించాల్సిందే. దీంతో రూలింగ్ పార్టీ తమకు అనుకూలంగా ఉండే అధికా రులను ఆర్వోలుగా నియమిం చుకునేందుకు ఇంట్రస్ట్ చూపుతుంది .మూడేళ్లుగా ఒకే చోట ఉండి, ఎన్నికల బాధ్యతలు చూసే అధికారులను బదిలీ చేయాలని జులై 31లోపు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశించింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ తమకు అనుకూలమైన అధికారులను ఆర్వోలుగా అపాయింట్‌మెంట్?చేసే పనిలో పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 19 మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇచ్చారు. వారు రెవెన్యూ శాఖకు రిపోర్టు చేసిన వెంటనే వారికి పోస్టింగ్ ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఆర్వో బాధ్యతలు చేసే పోస్టులో ఎవరున్నారు? ఆ ఆఫీసర్ చెప్పిన మాట వింటారా? ఎన్నికల సమయంలో సానుకూలంగా ఉంటారా? లేకపోతే మొండిగా వ్యవహరిస్తారా? అనే విషయాలను ఒకటికి రెండు మూడు సార్లు లెక్కలు వేసుకుని బీఆర్ఎస్ పార్టీ ఆర్వోలుగా నియమిస్తున్నట్టు తెలుస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బంది పెట్టిన ఆఫీసర్లు ఉంటే వారిని అక్కడి నుంచి తప్పించనుంది. తమకు ఫలానా ఆఫీసర్‌ను ఆర్వోగా నియమించాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు రికమెండేషన్లకు ప్రభుత్వం ప్రియారిటీ ఇస్తున్నట్టు సమాచారం.

# నిండిన మూసి ప్రాజెక్టు..దిగువ ప్రాంతానికి నీరు విడుదల

**నల్గొండ**

మూసి ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో మూడో గేట్లు 6 ఇంచుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధి కారులు .లోతట్టు ప్రాంతాలను ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టు: పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 644.55 అడుగులు వుంది. ఇన్ ఫ్లో 242.90 క్యూసెక్కులు. అవుట్ ఫ్లో 88.17 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 4.46 టీఎంసీలు ప్రస్తుత నీటి సామర్థ్యం



4.34 ఎంసీలు నమోదయింది. ఈ మూసి ప్రాజెక్టుకు హైదరాబాదులో కురుస్తున్న వర్షాల మూలంగా నిరంతరం భారీగా వరద నీరు చేరుకుంటుంది. 330 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మౌఖిక ఆదేశాల మేరకు మూడో గేటును సుమారు 11 గంటలకు ఉదయం ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలామని మూసి ప్రాజెక్ట్ అధికారులు తెలియజేశారు

# వైభవంగా గిరి ప్రదర్శన

**ఇంద్రకీలాద్రి**

పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు మరియు ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమంను ప్రారంభించారు.

గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి.

అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ ప్రారంభించినప్పటి నుండి ఈరోజు 5 వ సారి గిరిప్రదక్షిణ అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంక్షేమం కొరకు పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అందరికీ సంతోషంగా ఉన్నదని తెలిపారు. రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరి ఉన్నారు.

అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఈరోజు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి భక్తులు గిరిప్రదక్షిణ యందు పాల్గొనటం జరిగినదని, ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభించినప్పటి 5 వ సారి ఈరోజు నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణ కార్యక్రమం నందు భక్తులు ప్రతి నెల విశేషంగా పాల్గొంటున్నారని, రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరి ఉన్నారు.

ఈ కార్యక్రమం నందు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, చింకా శ్రీనివాస రావు, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మవైదిక సిబ్బంది, వేద పండితులు, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎల్ రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ రమేష్, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ వారు మరియు భక్తులు విశేషముగా పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

## ప్రతి నెలకు ?30,000 గౌరవ వేతనం ఇవ్వాలి-జిల్లా అధ్యక్షులు సాధిక్ పాష

**నాగర్ కర్నూల్**

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని నాగర్కర్నూల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సాధిక్ పాష అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రజా క్రాంతి దినపత్రికతో వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కమిషన్ తక్కువ ఇవ్వడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నామని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు 17240 మంది ఉన్నారని. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 540 మంది. లింగాల మండలంలో 25 మంది రేషన్ డీలర్ల ఉన్నావని వారు కోరారు. ప్రభుత్వ ప్రస్తుతం ఒక క్వింటాల్కు 70 రూపాయల కమిషన్ మాత్రమే ఇస్తున్నారని. ఒక డీలర్ కు 60,- 70 కిట్టాలు మాత్రమే ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నావని, ఐదువేల కవిషలతో 2000 కిరాయి, ఒక క్వింటాల్కు అమలీలకు 15 రూపాయల చోపున 1000, రూపాయలు, కరెంటు బిల్లు ప్రతి నెలకు 300 బియ్యం తూకం చేసే గుమస్తకు 4000 ఈ విధంగా మాకు ఎలాంటి లాభం లేదు. ఇలాంటి ఇబ్బందులతో ప్రతి నెల ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తూ అనేక ఇబ్బందులు భరిస్తూ జీవనం సాగించాలంటే ఎంతో కష్టాలతో నష్టాలతో ఉన్నాము మాకు రోజంతా కష్టపడితే 100 రూపాయలు కూడా మిగలడం లేదు ఇతర రాష్ట్రాల్లో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక విధంగా జీతాలు ఇస్తున్నారు కొన్ని రాష్ట్రాల్లో క్వింటాల్కు 250 రూపాయలు ఇస్తున్నారుమా కుటుంబాలు పోసించలేకపోతున్నామని, మా కుటుంబాల పై రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ దిష్టి సారించి ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు. ప్రతి రేషన్ డీలర్ కు నెలకు 30,000 గౌరవ వేతనం ప్రకటించి ఆదుకోవాలని రేషన్ డీలర్లు మొరపెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు రఘురాములు లింగాల, మండల అధ్యక్షులు ఏల్లగౌడ్, తిరుపతయ్య శంకర్ నాయక్ అరవింద్ గౌడ్ రాయవరం శేఖర్ శ్రీనివాసులు అప్పయిపల్లి అనురాధ లింగాల వెంకటరమణ లింగాల ఇగ్బాల్ రాంపూర్ తిరుపతయ్య వల్లవాపూర్ సువర్ణ కోమటికుంట,తదితరులున్నారు.

# హైదరాబాద్ లో భారత్ భవన్

**హైదరాబాద్ :**

దేశంలో ఏ రాజకీయ పార్టీకి కూడా లేని విధంగా.. బీఆర్ఎస్ పార్టీకి సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ మేరకు ఇవాళ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ శివారులోని కోకాపేటలో 11 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్థుల్లో నిర్మించనున్న భారీ భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ చేశారు. చండీహోమం, పుర్ణాహుతి కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని, వివిధ రాష్ట్రాల్లో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంది బీఆర్ఎస్ పార్టీ. హైదరాబాద్ లో అత్యాధునిక సాంకేతిక హంగులతో మరో భారీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మరే ఇతర రాజకీయ పార్టీలకు లేని విధంగా శిక్షణా సంస్థను ఏర్పాటు చేయనుందిరాజకీయపరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణఆ తరగతులు, కార్యకర్తలు, నాయకులకు అవసరమైన సమస్త, సమగ్రమైన సమాచారం లభించేలా భారత్ భవన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 15 అంతస్థుల్లో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలుస్తోంది. దేశంలోని ఏ ప్రాంతం వారు వచ్చినా సమస్త సమాచారం లభించేలా ఈ కేంద్రంలో ఏర్పాట్లు చేయనున్నారు. పెద్ద పెద్ద సమావేశ మందిరాలు, అత్యాధునికమైన డిజిటల్ లైబ్రరీ, వివిధ భాషా పత్రికలు, వాటిలో వచ్చే వార్తల సమాచారాన్ని క్రోడీకరించడం, పార్టీ నేతలకు అవసరమైన సమాచారాన్ని అందించడం, రాష్ట్రాల వారీగా, రంగాల వారీగా వివరాలను సమీకరించడం, వాటిని క్రోడీకరించడం వంటివి చేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు తరగతి గదులు, సమావేశ మందిరాలను ఏర్పాటు చేయనున్నారు. భారత్ భవన్ కు శిక్షణకు వచ్చే వారు బస చేసేందుకు అవసరమైన వసతి ఏర్పాట్లు కూడా ఈ భారత్ భవన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ లో ఉంటాయి. దేశంలోనే అత్యంత పేరున్న సంస్థల్లో పని చేసిన కొందరు సీనియర్లను ఇందులో శిక్షణ ఇచ్చేందుకు, పరిశోధన కార్యక్రమాల కోసం నియమించనున్నారు. విశ్రాంత అధికారులు, న్యాయ నిపుణులు, రాజకీయ రంగంపై అవగాహన ఉన్న వారిని నియమించి వారి సేవలను వాడుకోనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీలు కె.కేశవరావు, వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, బీబీ పాటిల్, దామోదర్ రావు, రంజిత్ రెడ్డి, సురేశ్ రెడ్డి, పసునూరి దయాకర్, మంత్రులు మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనా చారి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలె యాదయ్య సహా ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో సంప్రదాయాలకు గౌరవం

**-కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ఊరి ఉత్సవాలు**

**-పండుగ వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయం**

**-జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**మంథని**

ఉమ్మడి రాష్ట్రంలో కనుమరుగైన మన సంస్కృతి సంప్రదాయాలకు స్వరాష్ట్రంలో గౌరవం దక్కుతోందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంథని డివిజన్లోని ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో సోమవారం జరుగుతున్న భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధు పాల్గొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు ఉండేది కాదని, కర్రతో చేసిన బొడ్రాయిలను మాత్రమే ప్రతిష్టించుకునే వారని ఆయన గుర్తు చేశారు. ఈనాడు ప్రత్యేక రాష్ట్రంలో ఊరూరా పాలరాతితో బొడ్రాయి, భూలక్ష్మి సమేత విగ్రహాలను అంగరంగ వైభవంగా ప్రతిష్టించుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో నిర్వహించుకునే ఊరి ఉత్సవాలు ప్రతి కుటుంబంలో ఆనందం నింపుతోందని, ఎక్కడెక్కడో ఉండే ఇంటి ఆడబిడ్డలు ఈ ఉత్సవాల ద్వారా కలుసుకుంటున్నారని, గతంలో దసరా పండుగకు మాత్రమే ఆడబిడ్డలు వచ్చేవారని ఆయన తెలిపారు. గ్రామప్రజలంతా కలిసిమెలిసి ఐక్యతతో ఊరి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నారు.

# అభివృద్ధి పథంలో ముందంజలో రాష్ట్రం

**నాగార్జున సాగర్**



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నాగార్జున సాగర్ నియోజకవర్గ విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందింది. రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే. గతంలో కరెంట్ కష్టాలు ఎన్నో చూసాం. ఉమ్మడి రాష్టంలో అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఎండిన వరి పంట,మొక్క జోన్న, మిర్చి ,మొక్కలతో ప్రతిపక్షాల నేతలు నిరసనలు చేసే వారు.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రతిపక్షాలకు పని లేదు. గతంలో పవర్ హాలిడేస్ కారణంగా చాలా పరిశ్రమలు మూతపడ్డాయి..కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నో పవర్ హాలిడేస్. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రం అంధకారం అవుతుంది అని గత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో రాష్ట్రం విద్యుత్ కాంతులతో వెలుగుతోంది. విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి వలన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని అన్నారు.

# ఎమ్మెల్సీ రైతులకు క్షమాపణ చెప్పాలి

**రైతులు రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీకి వెన్నెముక అంటూనే రైతుల వెన్నెముక ఇరవడం లేదా..**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ సభ్యులు, తెలంగాణ ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి**

**కరీంనగర్**

తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు ఉత్సవాలు జరుపుతున్న ప్రభుత్వం, ఆ రైతు ఉత్సవాలలో ఒక ఎమ్మెల్సి మాట్లాడుతూ, రైతులు మా పంట నష్టపరిహారం ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నిస్తే, మీకు రైతుబంధు ఇస్తలేరా మల్ల పంట నష్టపరిహారం ఏంటి అని చెప్పేసి రివర్స్ వాళ్ళని తిట్టడం ఎంతవరకు సబబు, ఇంకొకరు ఆయన సివిల్ సప్లై శాఖ మంత్రి మాట్లాడుతూ, రైతే వెన్నుముక తెలంగాణకి, రైతు లేనిదే బిఆర్ఎస్ పార్టీ లేదు అని అంటారు, అలా చెప్పుకుంటున్న మంత్రిని, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాం, రైతులని వెన్నుముక ఇరవడానికి బోరానికి బస్తా కి ఐదు కిలోల చొప్పున కట్ చేసుకుంటూ, క్వింటాల్ కు దాదాపుగా 10 నుంచి 12 కిలోలు కట్ చేసి రైతు వెన్నుముక విరవట్లేదా మీరు అని చెప్పేసి, ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన ప్రశ్నిస్తున్నా అని అంబటి జోజి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. అంతేకాదు ముఖ్యమంత్రి హోదాలోకి వచ్చిన బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుల వారు ఎకరానికి పదివేలు ఇస్తామని చెప్పేసి దాదాపుగా 70 రోజులు దాటి పోయిన ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి, దానికి మీ సమాధానమేంది అని చెప్పేసి కూడా ప్రశ్నిస్తున్నాం, అంతేకాదు ధరణి పేరుతో నిన్న మంత్రివర్యులు గొప్ప, గొప్పలు చెప్పుకుంటూ పోతున్నారు దాని పేరుతో దాదాపుగా 40% మంది రైతులు కలెక్టరేట్ల చుట్టూ తైసిల్ ఆఫీసుల చుట్టూ విఆర్వోలు చుట్టూ రోజు తిరగడం చేస్తున్నారు, చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప, ఎక్కడ కూడా పని జరగడం లేదు. అంతేకాదు మీరు ఏదైతే రైతుబంధు పేరు చెప్పి దోచుకుంటున్నారో, ఆ రైతుబంధు పేరుమీద రైతులని మోసం చేస్తున్నారో, మిగతా ప్రభుత్వాలు ఉన్నప్పుడు దానికి ఇచ్చిన ప్రజా రైతులకు ఇచ్చిన సబ్సిడీ పనిముట్లు కావచ్చు, విత్తనాలు కావచ్చు, ఎక్కడైనా మీరు ఇస్తున్నారని ప్రశ్నిస్తున్న, అంతే కాకుండా ఇవాళ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి రైతుల గురించి మాట్లాడినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని చెప్పేసి కూడా ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అంబటి జోజి రెడ్డి ప్రశ్నించారు. సివిల్ సప్లై మంత్రి ని మేము ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన సవాల్, మీరు నిజంగా ధైర్యం ఉంటే కరీంనగర్ పరిధిలోనే కాదు ప్రతి చోటా బస్తాకి ఎన్ని కిలోలు కట్ చేసింద్రో మేం ప్రూఫ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు కరీంనగర్ కలెక్టరేట్ ముందు కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారా అని చెప్పేసి ప్రశ్నిస్తున్నాం, అంతేగాకుండా రైతుల పేరు చెప్పు కుంటూనే, రైతులని మోసం చేసుకుంటూనే, రుణమాఫీ అని చెప్పిన రుణమాఫీ కూడా చేయలేని నువ్వు రైతు వెన్నుముక ఇరవడం కాదా..? దానికి వడ్డీ మీద వడ్డీ కట్టించడం రైతు వెన్నుముక ఇరవడం కాదా అని చెప్పేసి ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన ప్రశ్నిస్తున్న, అంతేకాదు ఇంకా మీరు ఏదైతే వడ్ల కేంద్రాలలో ఇప్పటివరకు కూడా పడి ఉన్న కుప్పలు ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని, రోహిణి కార్తీ అయిపోతున్నది. రోనిలోనే మొదటిగా నాటు లేయండి అని చెప్పేసి మీ శాస్త్రవేత్తలు మీరు మీ ప్రభుత్వం నిర్ణయిస్తే, ఇప్పటివరకు కొనుగోలు ఇంకా జరగలేదు, ఇంకా 40% కల్లాలలోనే ఉండి రైతుల నానా ఇబ్బందులు పడుతుంటే దాని గురించి ఎక్కడ కూడా మాట్లాడకుండా, ఉత్సవాల పేరుతో ప్రభుత్వ ధనాన్ని మొత్తం ముంచుకుంటూ, పేరుతో వందల కోట్లు మీరు దోచుకుంటున్నాది నిజం కాదా అని చెప్పేసి ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన ప్రశ్నిస్తున్నాం. మీరు ఈ విధంగా ఉంటే ఈ 10వ సంవత్సరంలోనే మిమ్మల్ని ఇంటికి పంపించడానికి రైతులు ప్రజలు ఓటర్లు అందరు కూడా సిద్ధంగా ఉన్నారని కూడా మేము హెచ్చరిస్తున్నాము. ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు శంకర్, రమేష్, పెద్దెల్లి శేఖర్, ఎంఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఆనంపై దాడిని ఖండించిన టీడీపీ

**విజయవాడ :**


ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడడం అనాగరికం, అప్రజాస్వామికం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ సైకో చర్యలకు సమాధికట్టే రోజు దగ్గరలోనే ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు ఆనం వెంకట రమణారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్ తీరు చూస్తుంటే.. జర్మనీలో నాజీల దురాగతాలను కళ్లకు కడుతుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరమా అని ఫైర్ అయ్యారు. ఎంతసేపూ ప్రశ్నించిన వారిని వేధించడం, అణచి వేయడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోం దని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా అని హైకోర్టు పదే పదే ప్రశ్నించడం చూస్తుంటేనే... రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. జగన్ తాత, తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలను, దౌర్జన్యాలను, దోపిడి విధానాన్ని కొనసాగిస్తూ.. రాష్ట్రాన్ని నేరగాళ్లకు అడ్డాగా మార్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి సాధిస్తున్న దమనకాండకు ముగింపు పలికే రోజు దగ్గర్లోనే ఉందని.. దాడి చేసిన నింధితులను వెంటనే అరెస్ట్ చేసి, ఆనంకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాట్లు వెల్లడించారు. టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు వివరించారు. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతున్నారన్న కక్షతోనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం జగన్ రెడ్డి అండతో రాష్ట్రంలో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయన్నారు. పట్ట పగలు ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడడం జగన్ రెడ్డి రౌడీ పాలనకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులతో మమ్మల్ని భయ పెట్టాలనుకోవడం జగన్ రెడ్డి పగటి కల అన్నారు. తమపై ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడుతామని వివరించారు ఆనంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డిపై నెల్లూరులో దాడి జరిగింది. నెల్లూరు బీబీనగర్ సమీపంలో టీడీపీ నేత కిలారి వెంకటస్వామి నాయుడు నివాసం వద్ద ఆనం వెంకట రమణారెడ్డి ఉండగా 8 మంది దుండగులు ఆయనపై దాడి చేసినట్టు తెలుస్తోంది. ఆనంపై దాడి చేస్తున్న వారిని అక్కడే ఉన్న టీడీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో వారు రెండు వాహనాలను అక్కడే వదిలి పారిపోయారు. కర్రలు, మారణాయుధాలతో సహా దుండగులు అపార్ట్ మెంట్ దగ్గరకు వాహనాల్లో వచ్చారని తెలుస్తోంది. అపార్ట్ మెంట్ వాసులంతా కేకలు వేయడంతో దాడి చేయడానికి వచ్చినవారు పారిపోయారు. దాడికి ప్రయత్నించింది వైసీపీ నాయకులేనంటూ ఆరోపణలు వినపడుతున్నాయి. ఆనం వెంకట రమణారెడ్డి టీడీపీ వాయిస్ బలంగా వినిపిస్తున్నారని, అందుకే ఆయనపై దాడికి పాల్పడ్డారని అంటున్నారు ఆ పార్టీ నేతలు. వైసీపీ నాయకులే వారి అను చరులతో ఈ పని చేయించారని చెప్పారు. దుండగులు వాడిన రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని వివరాలు ఆరా తీస్తున్నారు.

# ఆది పురుష్ రిలీజ్ కు చినజీయర్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన మైథలాజికల్ మూవీ 'ఆది పురుష్' రిలీజ్ కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఇప్పుడు సినీ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జూన్ 6న సాయంత్రం 5గంటలకు ప్రారంభం కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో అప్ డేట్ తెగ వైరల్ అవుతోంది. ఈ కార్యక్రమానికి చినజీయర్ స్వామిజీ గెస్ట్ గా రాబోతున్నారు. ఆయనతో పాటు చిన జీయర్ భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని సమాచారం. అత్యంత గ్రాండ్ గా జరగనున్న 'ఆది పురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్ తిరుపతిలోని రీ వెంకటేశ్వర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో జరగనుండగా.. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు తెలుస్తోంది. అయితే చాలా మందికి టికెట్లు కూడా ఇచ్చారని ప్రచారం కూడా జరుగుతోంది. దీంతో ఓ పక్క ప్రభాస్ ఫ్యాన్స్, మరో పక్క చిన జీయర్ భక్తులు.. ఈవెంట్ కు హాజరై మహా సముద్రాన్ని తలపించేలా గ్రౌండ్ నిండిపోతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.'ఆది పురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్ ను తిరుపతిలోనే ఎందుకు ఏర్పాటు చేశారన్న విషయంపై చర్చ సాగుతోంది. ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి ఎంతటి ఘన విజయాన్ని సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా పార్ట్ 1 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా తిరుపతిలోని ఎస్వీ గ్రౌండ్స్ లోన నిర్వహించారు. ఆ తర్వాత ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇప్పుడు అదే సెంటిమెంట్ ను ఫాల్ అవుతూ ఆది పురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా అక్కడే నిర్వహిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మరి ఈ సెంటిమెంట్ ఆది పురుష్ కు కలిసొస్తుందా, లేదా అనేది తెలియాలంటే రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే.ఇక ఈ ఈవెంట్ కు ఆర్ఆర్ఆర్ సృష్టికర్త ఎస్ఎస్ రాజమౌళి కూడా హాజరు కానున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆదిపురుష్ ప్రీరిలీజ్ ఈవెంట్ ను భారీ ఎత్తున నిర్వహించబోతున్నారు. ఈ వేడుకలో దాదాపు 200 మంది సింగర్స్, 200 మంది డ్యాన్సర్స్ ప్రదర్శన ఇవ్వబోతున్నట్లుగా సమాచారం. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలోనే కనివినీ ఎరుగని రీతిలో ఈ వేడుక ఉండనుందని తెలుస్తోంది.కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ ఇటీవలే విడుదలై భారీ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీపై అన్ని వర్గాల్ల ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇప్పటికే సాహో, రాధే శ్యామ్ వంటి వరుస ఫ్లాపులతో నిరాశ పర్చిన ప్రభాస్.. ఈ సినిమా ద్వారా ప్రేక్షకులను అలరిస్తారని, మంచి విజయం సాధిస్తారని ఆయన ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. రాముని పాత్రలో కనిపించనుండగా, హీరోయిన్ కృతి సనన్ సీతగా కనిపించనుంది. జూన్




# 'టిల్లు స్క్వేర్' విడుదల తేదీ ప్రకటన





సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు యువతరం మెచ్చే కథాబలమున్న మీడియం బడ్జెట్ చిత్రాలను కూడా నిర్మిస్తున్నాయి. ఇప్పుడు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా 'టిల్లు స్క్వేర్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.


శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 'డీజే టిల్లు' చిత్రంతో ఘన విజయాన్ని అందుకున్న సిద్ధు, అదే పేరుతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, యువ ప్రతిభావంతుడు సిద్ధు అందించిన ఈ కొత్తతరం కామెడీ థ్రిల్లర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా డీజే టిల్లు పాత్రను ప్రేక్షకులు ఎంతగానో ఇష్టపడ్డారు. ఇప్పుడు ఈ యువనటుడు 'డీజే టిల్లు' సీక్వెల్ 'టిల్లు స్క్వేర్'తో వస్తున్నారు. ఈసారి రెట్టింపు వినోదాన్ని పంచడానికి స్టార్ నటి అనుపమ పరమేశ్వరన్ తోడయ్యారు.

ఈ సినిమాని 2023, సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నట్లు ఈరోజు ప్రకటించిన చిత్ర బృందం, సిద్ధు-అనుపమ పరమేశ్వరన్ ల రొమాంటిక్ పోస్టర్ ను విడుదల చేసింది. ఈ చిత్రం మొదటి భాగాన్ని మించి రెట్టింపు వినోదాన్ని, థ్రిల్ ని అందిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది. మల్లిక్ రామ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

ఇప్పటికే టిల్లు స్క్వేర్ పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. ఇక ఇప్పుడు విడుదల తేదీ ప్రకటనతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత పెరిగింది.

ఈ చిత్రానికి రామ్ మిరియాల, శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950